విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/
ములుగు | సంపుటి : 02 | సంచిక : 107 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 20 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


2లో

## మూడు రోజుల్లో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు

జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
వాతావరణ శాఖ వెల్లడి


2లో

## రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైయస్ షర్మిల


2లో

## ఏడేళ్ల హరితహారానికి రూ.10వేల కోట్లు ఖర్చు

మహేశ్వరం వరకు మెట్రో:
సీఎం కేసీఆర్ ప్రకటన

# కొండా మురళీ VS చల్లా ధర్మారెడ్డి

కొనసాగుతున్న మాటల యుద్ధం
తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ లేడు
నేను మొగోన్ని.. మీసాలు మెలేసా!



వివరాలు 2లో..

ఇటీవల వరంగల్‌లో జరిగిన కేటీఆర్ పర్యటనలో భాగంగా భహిరంగ సభలో కేటీఆర్ చేసిన వాఖ్యలపై కొండా మురళి ధ్వజమెత్తారు. కేటీఆర్‌పై కొండా విరుచుకుపడినంత పనే చేశారు. మాటలతో ఓ యుద్ధానికి తలపించారు. దీనికి స్పందిస్తూ పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి చేస్తున్న వాఖ్యలతో తెలంగాణలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. చల్ల ధర్మారెడ్డి ఘాటుగా స్పందిస్తూ ఢీ అంటే ఢీ అన్నట్టుగా మాటలతో యుద్ధానికి దిగుతున్న సంఘటన రాజకీయాల్లో చర్చనీయంశంగా మారుతున్నది.

- తీన్మార్ న్యూస్, వరంగల్



2లో

## ఉద్యోగుల మూల వేతనంపై 2.73 శాతం డీఏ పెంపు

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు ఉత్తర్వులు జారీ

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బాధితురాలు నిరాహార దీక్ష


2లో..



## అరెస్ట్ చేయాలంటే సంకెళ్ళు తప్పనిసరిగా వేయాలా..

బేడీలు (సంకెళ్లు) వేస్తే ఆర్టికల్స్ 14,19,21 విరుద్ధం

రైతులకు బేడీలు వేయడం సుప్రీంకోర్టు మరియు జాతీయ హక్కుల కమిషనర్ ఆదేశాలకు వ్యతిరేకం

అరెస్టు చేసినప్పుడు సంకెళ్లువేయవచ్చు అని ఏ చట్టంలో పేర్కొనలేదు

అరెస్టు అంటే ఏమిటో చట్టములో ఎక్కడ నిర్వహించలేదు

వారెంట్ కేసుల్లో కూడా అరెస్టు చేయడానికి ప్రత్యేక అనుమతులు తీసుకొని సంకెళ్లు వేయాలి

బేడీలు వేస్తే నష్ట పరిహారం



పార్ట్ -3

న్యాయవాది
ఎస్.ఆర్.ఆంజనేయులు


2 లో..

చిన్నారులు తినే వాటిపై కన్నేసిన కేటుగాళ్లు

ఎక్కడా కనిపించని ఫుడ్ సేఫ్టీ మెజర్స్

పరిశ్రమపై ఎస్వోటీ అధికారుల దాడులు

## నగరంలో కల్తీ దందా

## ఈ నెల 26న రైతుల ఖాతాల్లోకి రైతుబంధు




**హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రైతాంగానికి సీఎం కేసీఆర్ శుభవార్త చెప్పారు. ఈ మేరకు రైతుబంధు నిధుల విడుదలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈనెల 26 నుంచి రైతుబంధును రైతుల ఖాతాల్లో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రైతుబంధు నిధుల విడుదలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే పోడు భూముల పట్టాలు పంపిణీ తర్వాత వారికి కూడా రైతుబంధు డబ్బులు అందించాలని.. అందుకు చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖామంత్రి హరీష్ కాగా రాష్ట్రంలో ఇప్పటికే రైతులు విత్తనాలు వేసుకోడానికి భూమిని సిద్ధం చేసుకుంటున్నారు. ఇక వానలు పడితే విత్తనాలు పెట్టడమే తరువాయి. గతంలో రైతుబంధు పొందిన వారితో పాటు కొత్తగా పాస్ బుక్ వచ్చిన వారికి ఈసారి రైతుబంధు అందనుంది. మొదట తక్కువ భూమి ఉన్న రైతులకు రైతు బంధు డబ్బులను ఇస్తారు. ఆ తర్వాత ఎక్కువ భూమి ఉన్న వారికి అకౌంట్లలో రైతు బంధు సాయాన్ని అందిస్తారు.

# కొండా మురళీ Vs చల్లా ధర్మారెడ్డి

## కొనసాగుతున్న మాటల యుద్ధం

**వరంగల్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** కాంగ్రెస్ నేత కొండా మురళీ – బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు కొండా మురళీ కౌంటర్ ఎటాక్ ఇవ్వగా తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూడా స్పందిస్తూ మురళీ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడారు నీకు దమ్ముంటే రా..! వచ్చి పరకాలలో పోటీ చేసి గెలువు. కొండా మురళీ మీ భాష మార్చుకోండి. సురేఖ ఓ మహిళా అని మరిచి మాట్లాడుతున్నారు. వారి కుమార్తె కూడా వయసుకు మించి మాట్లాడుతున్నారు. మగతనం అంటే ఎలా తెలుస్తుంది..? నువ్వు రోడ్డు మీద కుక్కవు.. అందుకే కుక్కలా మొరుగుతున్నవ్! అభివృద్ధిలో నీ పాత్ర ఏంటో చెప్పు. కృష్ణ దేవరాయల కాలి గోటితో సరిపోవు నువ్వు. నువ్వు మర్డర్లు చేసింది నిజం కాదా? ఏబీఎన్ ఓపెన్ హార్ట్ విత్ ఆర్కేలో స్వయంగా ఒప్పుకున్నావ్ అని ధర్మారెడ్డి తెలిపారు. అసలు నువ్వు ఏం చేసి డబ్బులు సంపాదించావ్.. ఎన్ని కోట్లు పన్నులు కట్టావు చెప్పు పరకాలలో నువ్వు గెలవలేవనే వరంగల్ వెళ్లింది నిజం కాదా.. నీకు రాజకీయ పునర్జన్మ నిచ్చింది కేసీఆర్. నీ బ్రతుకేంటో మీ మేనకోడలు బయట పెట్టింది. సొంత గ్రామస్తుల భూములు లాక్కుని అమ్ముకున్నది వాస్తవం కాదా, కేటీఆర్, కేసీఆర్ మీద మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే మా కార్యకర్తలే ఉరికించి కొడతారు. అంటూ కొండా మురళీని ధర్మారెడ్డి హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ లేడు



**వరంగల్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** కాంగ్రెస్ నేత కొండా మురళి– బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. మంత్రి కేటీఆర్ లో మొదలైన విమర్శలు పర్వానికి ఇప్పట్లో బ్రేక్ పడేటట్లు కనిపించడం లేదు. మురళి–బీఆర్ఎస్ నేతలు తగ్గేదేలే అన్నట్లుగా సవాళ్లు విసురుకుంటున్నారు. కేటీఆర్, ఎమ్మెల్యే ధర్మారెడ్డి వ్యాఖ్యలపై మురళి ఈ రోజు తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ లేడని తెలిపారు. సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ కాళ్లు పట్టుకున్నాడు కాబట్టే కవిత అరెస్ట్ కాలేదని చెప్పారు. నాకు రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ. రేవంత్?రెడ్డిని కలిసి పరకాల టికెట్ అడుగుతా.. అధిష్టానం ఒప్పుకుంటే పరకాలలో నేనే నిలబడతా.. కొండా సురేఖని వరంగల్?లో గెలిపిస్తా.. నేను పరకాలలో గెలుస్తా.. నంది పైపులు అమ్ముకునే ధర్మారెడ్డి నన్ను బ్రతిమాలి పెద్ద కాంట్రాక్టు తీసుకున్నాడని కొండా మురళి తెలిపారు.

### నేను మొగోన్ని.. మీసాలు మెలేస్తా!

నేను మొగోన్ని.. మీసాలు మెలేస్తా.. నన్ను రౌడీ అంటున్నావు.. మీ పార్టీ నాకెలా ఎమ్మెల్సీ ఇచ్చింది. శ్రీకృష్ణదేవరాయులు వంశంలో పుట్టినోళ్లం. మీసాలు మెలేస్తం. నువ్వు ఆడది కాదాయే.. మొగోడివి కాదాయె.. మీసాలు లేక ఎవరో తెలియకపాయె.. మీసాలుంటే మెలేస్తే బుద్ధివంతుడివి, ధైర్యవంతుడివి అనుకునేవాళ్లం' అని కొండా మురళి, కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఉద్యోగుల మూల వేతనంపై 2.73 శాతం డీఏ పెంపు

### రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఒక డీఏ మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. ఈ మేరకు పింఛనర్లు, ఉద్యోగుల మూల వేతనంపై 2.73 శాతం డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. 2022 జనవరి నెల నుంచి పెరిగిన డీఏ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పెరిగిన డీఏ జూన్ నెల వేతనంతో కలిపి ఇవ్వనున్నట్లు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో 7.28 లక్షల మంది ఉద్యోగులు, పింఛనర్లకు లబ్ధి చేకూరనున్నట్లు హరీశ్రావు తెలిపారు. డీఏ పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై నెలకు రూ. 81.18 కోట్లు. ఏడాదికి రూ.974.16 కోట్ల భారం పడనుందని హరీశ్ రావు పేర్కొన్నారు. పెంచిన డీఏ ప్రకారం రూ.1,380 కోట్ల ఎరియర్స్ను ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.



## అరెస్ట్ చేయాలంటే సంకెళ్ళు తప్పనిసరిగా వేయాలా..

పార్ట్ -3

**బేడీలు (సంకెళ్లు) వేస్తే ఆర్టికల్స్ 14,19,21 విరుద్ధం**

**రైతులకు బేడీలు వేయడం సుప్రీంకోర్టు మరియు జాతీయ హక్కుల కమిషనర్ ఆదేశాలకు వ్యతిరేకం**

**అరెస్టు చేసినప్పుడు సంకెళ్లువేయవచ్చు అని ఏ చట్టంలో పేర్కొనలేదు**

**అరెస్టు అంటే ఏమిటో చట్టములో ఎక్కడ నిర్వహించలేదు**

**వారెంట్ కేసుల్లో కూడా అరెస్టు చేయడానికి ప్రత్యేక అనుమతులు తీసుకొని సంకెళ్లు వేయాలి**

**బేడీలు వేస్తే నష్ట పరిహారం**

**అఖిల భారత న్యాయవాదుల సంఘం జాతీయ కార్యవర్గం సభ్యుడు ఎస్.ర్.ఆంజనేయులు**

### బేడీలు వేస్తే నష్ట పరిహారం?

నిలోలీ గుప్తా గౌహతి హైకోర్టు న్యాయవాది. మానవ హక్కుల సంస్థకు కన్వీనరు. మార్చి 2 1992 రోజు రాత్రి 11 గంటలకు పోలీసు ప్రత్యేక దళం అతన్ని అరెస్ట్ చేసి దగ్గర్లో ఉన్న లాకప్పులో బందించారు తెల్లవారి ఉదయం అతనికి బేడీలు వేసి మిస్సా జైలుకు బస్సులో తీసుకువెళ్లారు ఆయన బేడీలు తీయమని కోరాడు ఆ తరువాత బేడీలు వేయడం గుప్త ప్రశ్నించాడు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బేడీలు వేశామని పోలీసులు చెప్పారు. అతన్ని నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేశారు. తనకు బేడీలులు వేసి అగౌరవపరిచారని తన గౌరవానికి భంగం కలిగించారని ప్రజల దృష్టిలో తను కించపరిచారని అందుకని సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి జైలు నుంచి గుప్తా ఉత్తరం పంపించాడు ఆ ఉత్తరాన్ని రిట్ గా స్వీకరించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రభుత్వానికి పోలీసు అధికారులకు నోటీసు జారీ చేశారు. సెక్యూరిటీ నిమిత్తం తప్పనిసరి పరిస్థితుల్లోనే బేడీలు వేయాల్సి వచ్చిందని అంతేకానీ ఉద్దేశపూర్వకంగా బేడీలు వేసింది కాదని ఒకవేళ అతని గౌరవానికి భంగం కలిగినట్లయితే సివిల్ కోర్టులో దావా చేసుకోవాలని అడ్వకేట్ జనరల్ వాదనలు చేశారు. గుప్తాని అరెస్ట్ చేసినప్పుడు అతను అరెస్టుకు పూర్తిగా సహకరించాడని తప్పించుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఎటువంటి ప్రతిఘటన చూపించలేదని ఉద్దేశపూర్వకంగా అతని గౌరవానికి భంగం కలిగించడానికి మాత్రమే బేడీలు వేశారని ఎలాంటి సహేతుక కారణం లేకుండా బేడీలు వేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19,21 లకు విరుద్ధమని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని నష్టపరిహారం చెల్లించాలని తరపు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న తరువాత హైకోర్టు బేడీలు వేయడం న్యాయ సమ్మతం కాదని తీర్పుచెప్పింది. అరెస్ట్ సమయంలో ఎలాంటి ప్రతిఘటనను చూపలేదని అందుకని జైలుకు బేడీలు వేసి తీసుకెళ్లడం ఏకపక్ష చర్య అని అలా చేయడం గుప్త గౌరవానికి భంగం కలిగించేదని దానివల్ల అతని ప్రతిష్ట ప్రజల దృష్టిలో దిగజారిందని రాజ్యాంగం ప్రసాదించిన 14,19,21 ఆర్టికల్లోని హక్కుల భంగం వాటిల్లిందని హైకోర్టు అభిప్రాయపడింది. చట్టాన్ని అమలుచేసి మనిషికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత హైకోర్టు పైన ఉంది పోలీసుల అమానుష ప్రవర్తనను కోర్టు చూస్తూ ఊరుకోదని గుప్తాకు కలిగిన నష్టాన్ని ఎలాంటి పరిహారంతో పూరించలేమని అయితే నష్టపరిహారాన్ని డబ్బు రూపంలో ఇవ్వమని ఆదేశించడం తప్ప ఇతర చర్యలు కోర్టు దగ్గర ఏవీలేవని అందుకని అతనికి 15 వేల రూపాయలు నష్టపరిహారం ప్రతివాదులు మూడు నెల్లో చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.

### అరెస్ట్ చేయాలంటే సంకెళ్ళు తప్పనిసరిగా వేయాల్సి ఉంటుందా...?

అరెస్టు చేసినప్పుడు సంకెళ్ళు వేయాలని చట్టంలో ఎక్కడా పేర్కొనలేదు అరెస్టు అంటే ఏమిటి?

అరెస్టు ఎలా చేస్తారు? అరెస్టు అంటే ఏమిటో చట్టములో ఎక్కడ నిర్వహించలేదు. ఒక వ్యక్తిని శారీరకంగా నిర్బంధించడం అతని కదలికలను నిలుపుదల చేయడాన్ని అరెస్టు అంటారు. అయితే ఈ అరెస్ట్ ఏదైనా నేరం చేశాడని బలమైన ఆరోపణలు ఉన్నప్పుడు గాని లేక ఏదైనా ఖూని నేర స్వభావం ఉన్న నేరం చేసినప్పుడు మాత్రమే చేయాల్సి ఉంటుంది అప్పుడు మాత్రమే అది అరెస్టు అవుతుంది (ఏ.ఐ.ఆర్ 1953 సుప్రీంకోర్టు)

అరెస్టు అంటే ఒక వ్యక్తి స్వేచ్ఛని నిలుపుదల చేయడం అది కోర్టు ఉత్తర్వుల వల్ల కావచ్చు లేక అతనిమీద ఆరోపించబడిన నేరానికి జవాబు చెప్పడానికి కావచ్చు అరెస్టు ఉద్దేశం రెండు రకాలుగా ఉంటుంది.

1 అతనిపై ఉన్న క్రిమినల్ ఆరోపణలకు కోర్టులో జవాబు చెప్పడానికి అతను ఏదైనా నేరం చేయకుండా నిరోధించడానికి.అరెస్టు శరీరాన్ని తాకడం వారిని నిర్బంధించడం ద్వారా చేయవచ్చు. అయితే నిన్ను అరెస్ట్ చేస్తున్నాము అని మాటల ద్వారా చెప్పాల్సి ఉంటుంది. మాటల ద్వారా గాని చర్యలవల్ల గాని అతని ఒప్పుకున్నప్పుడు అరెస్టు పూర్తయినట్లు భావించబడుతుంది. అరెస్ట్ చేసే క్రమంలో అవసరమైన బలప్రయోగాన్ని ఉపయోగించవచ్చు. అయితే ఆ వ్యక్తి అరెస్టును నిరోధించినప్పుడు మాత్రమే. బలప్రయోగాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది. జీవితఖైదుగా మరణశిక్ష విధించే నేరం చేసిన వ్యక్తుల అరెస్టులో అవసరమైతే చంపవచ్చు. అంతేకానీ సంకెళ్ళను వేయాలని ఎక్కడా పేర్కొనలేదు.

### సంకెళ్ల ఎప్పుడు వేస్తారు

ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు విచారణలో ఉన్న ముద్దాయిని కోర్టుకు తీసుకు వచ్చినప్పుడు సాధారణంగా సంకెళ్ళు వేస్తారు. సంకెళ్ళు అసాధారణ పరిస్థితుల్లో తప్ప మిగతా సమయాలలో వేయకూడదు అదేవిధంగా అరెస్టు అనేది కూడా అత్యవసరమైనప్పుడు మాత్రమే వేయాలని సుప్రీంకోర్టు ఓ కేసులో స్పష్టం చేసింది. అరెస్టు చేసే అధికారం ఉండడం ఒక ఎత్తు.దానికి గల కారణాలను చూపించడం మరో ఎత్తు. అధికారం ఉందని అరెస్టు చేయడం కాదు దానిని సమర్థించు కునేందుకు న్యాయబద్ధత కూడా ఉండాలి వ్యక్తిని అరెస్టు చేసి బంధించడం అనేది ఆ వ్యక్తి ప్రతిష్ట కి ఎంతో భంగం కలిగిస్తుంది కాబట్టి ఆరోపణ రాగానే అరెస్టు చేయడం కాకుండా వివేచనతో ఆలోచించి తగు కారణాలు ఉన్నప్పుడు మాత్రమే అరెస్టు చేయాలి. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడడంలో పోలీసుల బాధ్యత ఎంతో ఉంది. సంతృప్తికరమైన కారణాలు ఉన్నప్పుడు హీనమైన నేరాలకు పాల్పడినపుడు మాత్రమే అరెస్టు చేయాలి. ఎవరినైనా అరెస్ట్ చేసినప్పుడు ఆ వ్యక్తి కోరినప్పుడు అతని బంధువులను కానీ, న్యాయవాదిని గాని, అతని ప్రయోజనాలని చూసే ఏ వ్యక్తినైనా గాని అతను సంప్రదించి అవకాశాన్ని పోలీసులు కల్పించాలి. ఈ హక్కులు అన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 21,11(1) లతో మిళితమై ఉన్నాయని, వాటిని అమలు చేయడానికి సుప్రీంకోర్టు ఈ సూత్రాన్ని తన తీర్పులో పేర్కొంది. ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు అతని కోరిక ప్రకారం అతని బంధువులనుగానీ స్నేహితులను గాని అతని యోగక్షేమాలు పట్టించుకునే అవకాశం ఉన్న ఏ వ్యక్తినైనా అతను మాట్లాడే అవకాశాన్ని సాధ్యమైనంత త్వరగా కల్పించాలి.

- ఆవ్యక్తిని పోలీస్ స్టేషన్ కి తెచ్చిన వెంటనే ఈ హక్కులని ఆ పోలీస్ అధికారి తెలియజేయాలి.
- ఈ విషయాన్ని అతనికి తెలియజేశామని ఆ వ్యక్తి కోరికమేరకు అతను కోరిన వ్యక్తులకు అరెస్ట్ సమాచారాన్ని తెలియజేశామని పోలీసు అధికారులు డైరిలో రాయలయును. ప్రతి వ్యక్తికి ఈ హక్కుల రక్షణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 22(1) ప్రసాదిస్తుంది.
- ఆ వ్యక్తిని ఏ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తారో ఆ మేజిస్ట్రేట్ ఈ హక్కులు పోలీసులు అమలు చేశారా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలి.
- ఈ ఆవశ్యకతని ప్రతి అరెస్టులో పోలీసులు పాటించాలి మాన్యువల్లో ఉన్న హక్కులకి ఇవి అదనం. ఈ ఆవశ్యకతలు సంపూర్ణమైనది కావు. అయినప్పటికీ వీటిని పోలీసులు పాటించాల్సిందిగా పోలీసు డైరెక్టర్ జనరల్స్ అధికారులకి డిపార్ట్మెంటల్ ఉత్తర్వులు జారీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది అంతేకాక అరెస్ట్ చేయడానికి గల కారణాలను కూడా కేసు డైరీలో తప్పనిసరిగా వ్రాయవలసి ఉంటుంది.

## మూడు రోజుల్లో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు

### జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు | వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినా రాష్ట్రలో వర్షాల జాడ కనబడడం లేదు. రుతుపవనాల ఆలస్యంతో వర్షాలు పడడం లేదని వాతావరణ శాఖ చెబుతోంది. అయితే ఎట్టకేలకు వాతావరణ శాఖ రాష్ట్ర రైతులకు శుభవార్త చెప్పింది. మరో మూడు రోజుల్లో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ప్రకటించింది. జూన్ 21 వరకు రాష్ట్రంలో రుతుపవనాలు రావొచ్చని పేర్కొంది. అయితే జూన్ 25 తెలంగాణలో స్వల్పంగా వానలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. వ్యవసాయ పనులు ప్రారంభించుకోవచ్చని సూచించింది. అరేబియా సముద్రంలో ఏర్పాడిన బిపార్ జాయ్ తుఫాన్ వల్ల రుతుపవనాలు ఆలస్యంగా వస్తున్నట్లు వివరించింది. నిన్నటి వరకు రుతుపనాలు నెమ్మదిగా కదిలాయని ఇప్పుడు కాస్తం చురుకుగా ఉన్నట్లు తెలిపింది. అయితే రాష్ట్రంలో ఇప్పటికీ ఎండలు మండి పోతున్నాయి. మంగళవారం కూడా తెలంగాణలో కోన్ని జిల్లాల్లో వడ గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. కరీంనగర్, పెద్దపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాలో వడ గాలులు వీస్తాయని పేర్కొంది. తెలంగాణ అంతటా రుతుపవనాలు విస్తరించడానికి మూడు రోజుల సమయం పడుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 22, 23, 24 రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరించనున్నాయి. అటు ఏపీలో రుతుపనాలు ఇప్పటికే ప్రవేశించాయి. రాయసీమలోకి రుతుపవనాలు వచ్చినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల రాకతో స్వల్పంగా వర్షాలు పడతాయని చెప్పింది. రుతుపవనాలు తమిళనాడు మీదుగా రాయలసీమలోని పలు ప్రాంతాలపై విస్తరిస్తూ దక్షిణ కోస్తాకు విస్తరిస్తాయని వాతావరణ శాఖ వెల్లడింంది.

## రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైయస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ , రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్ గఢ్ సీఎం భూపేష్ బఘేల్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, శివసేన పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఎంపీ సంజయ్ రౌత్, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మాజీ పీసీసీ చీఫ్ నవ్ జ్యోత్ సింగ్ సిద్దూతో పాటు పలువురు రాహుల్ గాంధీకి అభినందనలు తెలిపారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇది చాలా సంతోషకరమైన రోజని, మీరు మీ పట్టుదల, సహనంతో ప్రజలకు స్ఫూర్తినిస్తూ హృదయ పూర్వక ప్రయత్నాల ద్వారా సేవ చేస్తూ ఉండాలని షర్మిల ట్వీట్ లో కోరారు. ఆరోగ్యవంతంగా, సుఖ సంతోషాలతో విలసిల్లాలని అకాంక్షించారు.

### కాంగ్రెస్ లో విలీనం నిజమేనా..?

తెలంగాణలో వైఎస్సార్ టీపీని కాంగ్రెస్ లో కలిపేస్తారంటూ ప్రచారం జరుగుతున్న వేళ రాహుల్ కు షర్మిల విషెస్ చెప్పటం ఆసక్తికరంగా మారింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రత్యేకించి రాహుల్ కు షర్మిల ట్వీట్ చేయటం వెను క ఉద్దేశం కూడా అదే అని పలువురు నేతలు రీ ట్వీట్లు మొదలుపెట్టారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత రెండు సార్లు బెంగళూరు వెళ్లిన షర్మిల డిప్యూటీ సీఎంను కలిసిన సందర్భాలను కూడా ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. అయితే షర్మిల మాత్రం అవన్నీ ఏమీ లేవని, తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసే ప్రసక్తే లేదని చెబుతున్నారు.

## ఏడేళ్ల హరితహారానికి రూ.10వేల కోట్లు ఖర్చు

### మహేశ్వరం వరకు మెట్రో: సీఎం కేసీఆర్ ప్రకటన

**రంగారెడ్డి, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** హరితహారం అంటే తొలినాళ్లలో కాంగ్రెస్ నేతలు జోకులేశారని, కానీ ఇవాళ దానివల్లే తెలంగాణలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. గత ఏడేళ్లలో హరితహారం కోసం రూ. 10వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేసీఆర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా హరితోత్సవం నిర్వహిస్తోంది ప్రభుత్వం. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులోని అర్బన్ పార్కులో సీఎం కేసీఆర్ మొక్కలు నాటి అక్కడ బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణలో 85 శాతం ప్రాజెక్టులు పూర్తయ్యాయి. గ్రామాలన్నీ పచ్చగా ఉన్నాయి. విడిపోతే తెలంగాణ నాశనం అవుతుందని అన్నారు. కానీ, ఇప్పుడు అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉంది. గోదావరి నీటిని వందల ఫీట్లువేసినా బోర్లలో నీళ్లు పడేవి కావు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును కాంగ్రెస్ అడ్డుకుంది. కానీ, ఆ ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు తెచ్చే బాధ్యత నాది. అలాగే గోదావరి నీటిని గండిపేట, హిమాయత్ సాగర్‌కు లింక్ చేస్తాం. చెవేళ్ల ప్రాంతానికి మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని తుమ్మలూరు బహిరంగ సభ వేదికగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. అలాగే శంషాబాద్ నుంచి మహేశ్వరం వరకు మెట్రో మార్గం పొడిగించేందుకు చర్యలు సైతం తీసుకుంటామన్నారాయన.

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బాధితురాలు నిరాహార దీక్ష

**న్యూఢిల్లీ, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** న్యాయం కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బాధితురాలి పోరాటం కొనసాగుతోంది. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే బాధితురాలు, ఆరిజన్ డైరీ ప్రతినిధి శేజల్ నిరాహార దీక్ష చేపట్టారు. దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు డిమాండ్ చేస్తోంది. కాగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రభుత్వ భూమిని తన భూమంటూ తమకు అమ్మడంతో పాటు లైంగికంగా తనను వేధించారని శేజల్ ఆరోపించిన విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం ఇదే విషయంపై శేజల్ తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే తోటి వారు స్పందించి శేజల్‌ను ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత కూడా శేజల్ తన పోరాటానికి కొనసాగించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిన్నయ్యపై చర్యలు తీసుకోవాలని సీబీఐకి ఫిర్యాదు చేశారు. మహిళా దినోత్సవం రోజు ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ చిత్రపటానికి శేజల్ పాలాభిషేకం చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలని కోరారు. దశబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై లైంగిక వేధింపులు చేసిన చిన్నయ్యని సస్పెండ్ చెయ్యాలని శేజల్ డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం ఎన్నో చేస్తున్నారని కానీ తమకు జరిగిన అన్యాయంపై పోరాడుతుంటే ముఖ్యమంత్రి స్పందించడం లేదన్నారు. దుర్గం చిన్నయ్యపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. నిరసన తెలపడంతో భాగంగా పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఆ తరువాత కూడా శేజల్ ఏదో ఒక విధంగా తన పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. తనకు న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లాలంటూ పోలీసులు కూడా తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపారు. బెల్లంపల్లి పోలీసులు దొంగలకు సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. మూడు రోజుల పాటు అక్రమంగా కిడ్నాప్ చేసి ఆధారాలు తీసుకుని, తమపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు ఎవరు పెట్టకపోయినా తమను అదుపులోకి తీసుకుని ఎమ్మెల్యే చెప్పినట్లు చేయాలంటూ సీఐ బాబురావు, ఎస్సై రాజశేఖర్, ఆంజనేయులు బెదిరించారని తెలిపారు. తెలంగాణాలో ఫిర్యాదులు చేస్తే ఎవరు పట్టించుకోలేదని అందుకే సీబీఐని ఆశ్రయించామన్నారు. కోర్టుకు వెల్దామనుకుంటే పోలీస్ స్టేషన్‌లోనే తమను బెదిరించారన్నారు. ఈ పోరాటంలో కుటుంబ సభ్యుల మద్దతు తనకు ఉందని శేజల్ పేర్కొన్నారు.

## నగరంలో కల్తీ దందా

### చిన్నారులు తినే వాటిపై కన్నేసిన కేటుగాళ్లు

### ఎక్కడా కనిపించని ఫుడ్ సేఫ్టీ మెజర్స్ | పరిశ్రమపై ఎస్వోటీ అధికారుల దాడులు



**హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):** నగరంలో కల్తీ దందా ఎక్కువైపోతోంది. ఐస్‌క్రీములు, చాక్లెట్లు, మషాలాలు, నూనె, అల్లంవెల్లుల్లి పేస్ట్ ఇలా ఇంట్లోకి ఉపయోగించే సరుకులు, చిన్నారులు తినే వాటిపై కన్నేసిన కేటుగాళ్లు కల్తీకి తెరలేపారు. ప్రమాదకరమైన వాటితో, ఆకర్షించే ప్యాకింగ్లతో కల్తీ సరుకును తయారు చేసి మార్కెట్లోకి విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతున్నారు. కల్తీ దందాలపై అధికారులు ఎప్పడికప్పుడు కొరడా ఝుళిపిస్తున్నప్పటికీ ఏదో ఒక చోట కల్తీ పరిశ్రమలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా నాసిరకం వస్తులతో బిస్కట్లను తాయారు చేస్తున్న పరిశ్రమపై ఎస్వోటీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. నగరంలోని అల్లాపూర్‌లో కల్తీ బిస్కట్ పరిశ్రమపై సైబరాబాద్ ఎస్ఓటీ బృందం దాడులు నిర్వహించింది. నాసిరకమైన వస్తువులతో బిస్కట్లు తయ్యారి చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్న కేటుగాడిని అదుపులోకి తీసుకున్నారు. కల్తీ బిస్కట్ల తయారీతో నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. పరిశ్రమలోని పరిసరాలు కంపుకొడుతున్న పరిస్థితి. ఎలాంటి అనుమతులు లేకుండానే పరిశ్రమ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదకరమైన ఫుడ్ కలర్స్ కలిపి వివిధ ప్లేవర్స్ బిస్కట్ తయారీకి కంత్రీగాళ్లు తెరలేపారు. పరిశ్రమలలో ఫుడ్ సేఫ్టీ మెజర్స్ ఎక్కడా కనిపించని పరిస్థితి. దీంతో భారీగా కల్తీ బిస్కట్స్‌లను ఎస్వోటీ బృందం చేసింది. కల్తీ బిస్కట్ పరిశ్రమ నడుపుతున్న షేక్ ఖదీర్ అనే నిందితుడిని అరెస్ట్ చేశారు.

## ఘనంగా హరితోత్సవ కార్యక్రమం




పెబ్బేరు, జూన్ 19(తీన్మార్ న్యూస్):

[illegible] లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి [illegible] తలపెట్టిన 'తెలంగాణకు హరితహారం'తో పల్లెలు [illegible] పరుచుకున్నదని మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు సోమవారం పెబ్బేరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు మత్స్య కళాశాలలో తెలంగాణ హారితోత్సవం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హారిత హారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడంతో పాటు మొక్కల సంరక్షణే లక్ష్యంగా ధీర్ఘకాలిక ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం హరిత నిధిని ఏర్పాటు చేసిందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, సువర్ణ వెంకట్రాములు, గోపిబాబు, రామకృష్ణ, ఎల్లస్వామి, చిన్న ఎల్లారెడ్డి, అశ్విని సత్యనారాయణ, పద్మ వేణు యాదవ్, సుమతి ఎల్లయ్య యాదవ్, మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, మత్స్య కళాశాల ఏడి నాగలక్ష్మి, అధ్యాపకబృందం, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మరియు మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు





వలిగొండ, జూన్ 19(తీన్మార్ న్యూస్):

వలిగొండ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రాహుల్ గాంధీ పేరు మీద అర్చన చేయించి రాబోయే 2024 సంవత్సరంలో భారత దేశ ప్రధానిగా కావాలని వలిగొండ మండల కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రక్తదానం
- రక్తదానం ప్రాణదానంతో సమానం
- మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్) :

మహబూబ్ నగర్ జిల్లా, కాంగ్రెస్ కార్యాలయంలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నిర్వహించి, రక్తదాన శిబిరంలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి(జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. వసంత రాఘవేందర్ రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు జె.చంద్రశేఖర్, ఎన్ఎస్యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముకుందం రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య, మరియు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు





- కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండా నాటి అండగా రాహుల్ గాంధీ
- దేశ ప్రజలంతా రాహుల్ గాంధీ వైపు
- ఈ దొరల పాలన నుంచి త్వరలో బయటకు పోదాం
- తెలంగాణ యువత కాంగ్రెస్ గెలుపు కోసం పోరాటం
- గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం
- కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్) :

వనపర్తి జిల్లా, కొత్తకోట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆస్పత్రి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ అభిమానుల మధ్య పేషంట్లతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి రాహుల్ గాంధీ జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తే యువత భారతదేశం అంత పర్యటించి కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండా నాటి అండగా నేనున్నాను అని చెప్పి ప్రతి గుండెను హత్తుకుంటూ జోడయాత్రతో దేశమంతా సోదర భావాన్ని పంచి పునాది వేశారని కొనియాడారు. దేశ ప్రజలంతా రాహుల్ గాంధీ వైపు చూస్తున్నారని దేశ ప్రజలు ఆశీస్సులతో భావి భారత ప్రధానిగా దేశ ప్రజలకు చిరస్మరణీయ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దొరల బాంచన్ బతుకుల పాలన నుంచి త్వరలో బయటకు పోదాం, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని అన్నారు. తెలంగాణ యువత కాంగ్రెస్ గెలుపు కోసం పోరాటం చేస్తున్నారని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఎన్జే బోయెజ్, పి. కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు ధన్వాడ బాలస్వామి, మేస్త్రి శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీచుపల్లి యాదవ్, మైనార్టీ నాయకులు సలీం ఖాన్, ముజీబ్, తాయాబ్, సింగిల్ విండో డైరెక్టర్ రామ్ లాల్ నాయక్, పి.మోహన్ రెడ్డి, జెకె ప్రసాద్, జెసిబి రాములు, భాను ప్రకాష్ రెడ్డి, నారాయణ, పాముపురం ఉప సర్పంచ్ రామచందర్, సికిందర్, పి.రవీందర్ రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, లక్ష్మయ్య యాదవ్, రాములు, సాయికుమార్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ





పెబ్బేరు, జూన్ 19(తీన్మార్ న్యూస్):

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పెబ్బేరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సోమవారం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్? పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణుల్లో పోషకాహార లోపం, రక్త హీనత లేకుండా కాపాడేందుకు కేసీఆర్ కిట్‌కు అనుబంధంగా వీటిని ప్రభుత్వం అందజేస్తోందని అన్నారు. బిడ్డ పుట్టినప్పుడు కేసీఆర్ కిట్ ఇచ్చినట్లుగానే, బిడ్డ కడుపులో ఉండగానే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ ఇచ్చే మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కిట్‌లో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో కర్జూర, 3 ఐరన్ సిరప్ బాటిళ్లు, అరకిలో నెయ్యి, 200 గ్రాముల పల్లిపట్టి, ఒక కప్పు, ప్లాస్టిక్ బాటిల్ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాకేష్ రెడ్డి, డా.రాముడు, సిఎచ్ఓ అమృత, పిఎచ్ఎన్ సత్యమ్మ, హెల్త్ సూపర్ వైజర్ వెంకటసుబ్బమ్మ, సూర్య నారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, రాజేష్ గౌడ్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం




- ముఖ్య అతిధిగా పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి
- తన సొంత నిధుల నుండి 25,000 వేల రూపాయలు బహుమతి అందజేత

ఇబ్రహీంపట్నం, జూన్ 19(తీన్మార్ న్యూస్):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్మెట్ మండలం, అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రికెట్ టోర్నీ లో ప్రథమ బహుమతి విజేత యాచారం అజ్మాత్ టీం కి రూ.50,000/- వేల రూపాయలు, ద్వితీయ బహుమతి విజేత అనాజ్ పూర్ టీం లకు తన సొంత నిధుల నుండి 25 వేల రూపాయలను మర్రి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులలో ఉత్సాహం ఉల్లాసం పెంచేందుకు క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని,యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, గ్రామాల్లో ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం వల్ల యువతకు ఆటలపై మరింత ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. యువతకు క్రీడలు శారీరకంగా మానసికంగా చాలా అవసరమని క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో ప్రతిభను కనబరచి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని యువకులకు పిలుపునిచ్చారు.మర్రి నిరంజన్ రెడ్డి టోర్నమెంట్ నిర్వహించిన ఆర్గనైజర్లు ఎర్పుల శ్రీకాంత్, రాచపాక వంశీ, రాగని వినోద్, ఏర్పుల వంశీలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు కమలాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ఇరు జట్ల క్రీడాకారులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




పెబ్బేరు, జూన్ 19(తీన్మార్ న్యూస్):

భారత్ జోడో యాత్ర రథ సారథి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములు ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, నరేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, ధూపం సర్వేష్, జయపాల్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, టౌన్ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గౌడ్, మండల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, వల్లపురెడ్డి హేమంత్ రెడ్డి, రాజా గౌడ్, గంధం సునిల్, వినయ్, గంధం అంజి, పరశురాం, బాలచందర్, రాముడు, సాయి ప్రసాద్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిద్దె శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి



వలిగొండ, జూన్ 19(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రతి గల్లీ లో తిరుగుతూ డ్రైనేజీ సిసి రోడ్లను పరిశీలించి, కాలనీవాసుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి అధికారులతో మాట్లాడి సత్వరమే వారి సమస్యలను పరిష్కరించ వలసింది సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, ఎంపీటీసీ పలుసం రమేష్, సింగిల్ విండో చైర్మన్ లు సురకంటి వెంకటరెడ్డి, చిట్టెడ్డి వెంకటరామిరెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మండల నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, కొండూరు వెంకటేష్ గౌడ్, ఐటి పాముల రవి, మామిళ్ళ రత్నయ్య, చిత్తాపురం మాజీ ఎంపీటీసీ నల్లబోలు నరసింహ, మాజీ ఎంపీపీ నాగరాజు, మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ నూతన దేవాలయ నిర్మాణానికి విరాళలు

- అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి

యాచారం, జూన్ 19(తీన్మార్ న్యూస్):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలం, కొత్తపల్లి గ్రామంలో శాలివాహన (కుమ్మరి సంఘం) వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ నూతన దేవాలయ నిర్మాణానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి తన వంతుగా రూ.21000/- ఇరవై ఒక వెయ్యి రూపాయలను శాలివాహన కుమ్మరి సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నిర్మించే నూతన ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా నిలుస్తాయని ప్రజలందరిలో భక్తి భావం పెరుగుతుందని, ఆలయ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరింతగా కృషి చేస్తానని.రేణుక ఎల్లమ్మ దేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి గారిని శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ కుమ్మరి సంఘం యువజన అధ్యక్షులు ఆడాల గణేష్, కొత్తపల్లి శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు అడాల వెంకటేష్, జంగయ్య, యాదయ్య, బుచ్చయ్య, పేద్ద యాదయ్య, చిన్న నరసింహ, చందు, తధితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల గడువు పొడగించాలి

- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్



**ఇబ్రహీంపట్నం, జూన్ 19(తీన్మార్ న్యూస్):**

వృత్తికులాలకు ఆర్థిక సహాయం పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును పెంచాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కప్పాపహాడ్ గ్రామంలో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇంటి ఇంటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వృత్తి కులాలకు వారికీ వృత్తులు ఆధునికరణ పనిముట్లు, ముడిసరుల కొనుగోలు కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించేందుకు ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని, కానీ లక్షలాది మంది ఈ పథకాని కి అర్హులుగా ఉన్నారని పేరుక్కోన్నారు. ధరఖాస్తు సమయంలో కులం, ఆదాయం, ధృవపత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులు జత పర్చాల్సిన ఉన్నందున ఆయా పత్రాల కోసం అనేక మంది వృత్తిదారులు మండల కేంద్రాల వద్ద చుట్టు రోజుల తరబడి తిరుగున్నారని అన్నారు. సర్టిఫికేట్ జారీ చేయడం లో తీవ్ర జాప్యం జరుగుతోందని, సర్వర్ డౌను అవుతుండటం వంటి సాంకేతిక సమస్యలతో వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో వృత్తిదారులు తాము ఆర్థిక సాయం దొరకదనే ఆందోళన చేందుతున్నారని, ఈ నేపథ్యంలో ధరఖాస్తు గడువును పోడగించాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చాతాళ్ళ జంగయ్య మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైనేజి సమస్యలు, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు లేని నీరు పేదలకు ఇండ్ల స్థలాలను డబల్ బెడ్ రూమ్ లు రాక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు మద్దెల శ్రీకాంత్, ప్రభుదాసు, దాసు, ఫగిల్ల వెంకటేష్, దేవరకొండ భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- మొండి గౌరెల్లి గ్రామ సర్పంచ్ బండిమీది కృష్ణ



**యాచారం, జూన్ 19(తీన్మార్ న్యూస్):**

వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని మొండి గౌరెల్లి గ్రామ సర్పంచ్ బండి మీది కృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొండి గౌరెల్లి గ్రామంలో గ్రామ సిబ్బంది ఆధ్వర్యం లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి మీది కృష్ణ మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని నాటిన మొక్కల పరిరక్షణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెట్లను పెంచడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్యరహిత సమాజాన్ని అందించ గలుగుతామని, భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే హరితహారం అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే తరాల ఆరోగ్యకరమైన భవిష్యత్ ను ముఖ్యమంత్రి దృష్టిలో ఉంచుకొని హరిత హారం కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తూ హరితహారంలో తెలంగాణ రాష్ట్రంను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హరిత హారం కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. పర్యావరణం బాగుంటేనే ప్రజలందరు క్షేమంగా ఉంటారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమములో ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, ఐకెపి సిబ్బంది జంగయ్య, విజయలక్ష్మి, కట్టెల కృష్ణయ్య, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది, తధితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ స్వాతి మహేష్

**భువనగిరి టౌన్, 19(తీన్మార్ న్యూస్):**



పట్టణంలోని 17వ వార్డు శ్రీరామ్ నగర్ కు చెందిన అందే రాములమ్మ అనారోగ్యము మృతి చెందారు. విషయం తెలిసి వెంటనే 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంతక్రియల ఖర్చుల కోసం రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, వార్డ్ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కిరణ్, పిలక సతీష్, ఆనంద్, రామకృష్ణ, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మహిళ పారిశుద్ధ్య కార్మికులతో రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు

- పాల్గొన్నా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి టౌన్, జూన్ 19(తీన్మార్ న్యూస్):**



జిల్లా కేంద్రంలో 23వ ఇందిరానగర్ లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో భావి భారత ప్రధాని మాజీ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ 53వ జన్మదిన సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మున్సిపల్ మహిళా పారిశుద్ధ కార్మికులతో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ ను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 9 సంవత్సరాల నుండి భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న నియంత బిజెపి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తు భారతదేశ ఐక్యత కోసం తన ప్రాణాలను ప్రాణంగా పెట్టి ఎండనక, వాననక, చలినక ఆది శంకరాచార్యులు తర్వాత కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా నాలుగు వేల కిలోమీటర్ పాదయాత్ర చేసిన ధైర్యశీలి నిస్వార్థ రాజకీయ నాయకుడు రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఆదివాసి, ముస్లిం, బడుగు బలహీన వర్గాలు ప్రజలు పడుతున్న ఇబ్బందులను వాళ్ల స్థితిగతులను ప్రత్యక్షంగా చూడడం జరిగింది. రెండుసార్లు ప్రధానమంత్రిగా అవకాశం వచ్చిన కూడా పదవిని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి రానున్న శాసనసభ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి రాహుల్ గాంధీ 2024లో ప్రధానమంత్రిని చేసేంతవరకు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండే లాల్ రాజ్, జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్, వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, సాల్వేరు ఉపేందర్, నువ్వుల రాజు, ఈశ్వర్ బాబు, బర్రె నరేందర్, రాము, క్రాంతి, నర్సింగరావు, ఎల్లేష్, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు నిర్మల రేణుక, అలివేలు, యాదమ్మ, బుజ్జి, నర్మదా, ఎల్లమ్మ, మంగ, సావిత్రి, విజయ, లక్ష్మమ్మ, పోచమ్మ, సుధా, చంద్రన, తదితరులు పాల్గొన్నారు.

# వయోజన విద్య కేంద్రాల సందర్శన





**భువనగిరి, జూన్ 19(తీన్మార్ న్యూస్):**

మండలంలోని వడపర్తి గ్రామంలో 100% అక్షరాస్యత సాధించుటకై ఏర్పాటు చేసిన వయోజన విద్య కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర వయోజన విద్య శాఖ డైరెక్టర్ ఉషారాణి స్థానిక గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి కలిసి సందర్శించారు. ముందుగా సర్పంచ్ మరియు గ్రామస్తులతో సమావేశమై గ్రామ అక్షరాస్యత స్థాయిని పరిశీలించి అక్షరాస్యత ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామంలోని ఏర్పాటు చేసిన వయోజన విద్య కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. అభ్యాసకులు ప్రగతిని పరిశీలించి సంతృప్తి వెలిబుచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో వాలంటీర్లను మరియు గ్రామ ప్రజలు సహకారంతో 100% అక్షరాస్యత సాధించేందుకు జిల్లాలోని మొట్టమొదటి అక్షరాస్యత సాధించిన గ్రామంగా పేరు తీసుకురావాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, నల్లగొండ జిల్లా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు గణేష్, రాష్ట్ర వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు వీరభద్రరావు, ప్రసాద్, నరసింహారెడ్డి, వి.మమత, వాలంటరీలు అరుణ్, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి జుబేర్, తదితరులు, పాల్గొన్నారు.

## బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఘనంగా జన్మదిన వేడుకలు

- గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో

**గజ్వేల్, జూన్ 19(తీన్మార్ న్యూస్):**



బావి భారత, ప్రధాని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి పేద రోగులకు పండ్లు బ్రెడ్లు లను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సిరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ పోత్నక్ ప్రమోద్ కుమార్ కలసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- భారత జోడో యాత్రతో దేశాన్ని ఐక్యం చేసిన దీశాలి రాహుల్ గాంధీ
- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



**సూర్యాపేట టౌన్, జూన్ 19(తీన్మార్ న్యూస్) :**

జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేకు కటింగ్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి, బాణసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ 2004 ,2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీ కి దక్కుతుందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనని అన్నారు. భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, యువకిశోరుడు, రాహుల్ గాంధీ ఈ దేశంలోని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం మరియు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యమని తెలిపారు.

## ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం




**సూర్యాపేట టౌన్, జూన్ 19(తీన్మార్ న్యూస్):**

ఐఐటి అడ్వాన్స్డ్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ రీజనల్ ఇంచార్జ్ జి.రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో నారాయణ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ప్రకటించిన అడ్వాన్స్డ్ ఐఐటి ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థలు రావిరాల జోన్ లో విద్యను అభ్యసించిన సూర్యాపేటకు చెందిన విద్యార్థి బాలాజీ రెడ్డికి ఆల్ ఇండియా 9 వ ర్యాంక్ తో పాటు మరో పదకొండు మంది జాతీయ ర్యాంకులను వివిధ కేటగిరీలో సాధించారని తెలిపారు. ఓపెన్ కేటగిరీలో ఎం వినిల్ కృష్ణ 687 ర్యాంక్, పిడబ్ల్యుడి కేటగిరిలో వి ప్రేమ్ సంతోష్ 12 వ ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో ఎం సాయినాథ్ 101 ర్యాంక్, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో ఎన్ రికిత్ రెడ్డి 155 వ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో ఎం మనస్విని 238 వ ర్యాంక్, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఎం లక్ష్మీ ప్రసన్న 256 ర్యాంక్, ఓబీసీ కేటగిరీలో డి చెన్నకేశవ గౌడ్ 396 ర్యాంకు సాధించారని తెలిపారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరూ నారాయణ విద్యాసంస్థలలో చదువుతూ సూర్యాపేట ప్రాంతానికి చెందిన వారు కావడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. ఈ ఫలితాలతో సూర్యాపేటకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థుల అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ కీసర వెంకటరెడ్డి అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం చంద్రమోహన్ రెడ్డి, ఏవో ఎం కృష్ణంరాజు, సిబ్బంది ఎస్ కేశవులు, సిహెచ్ శంకర్,డి.నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి, జూన్ 19(తీన్మార్ న్యూస్):**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత చైతన్య రథసారథి నడకతో దేశానికి ప్రగతి వైపు దారిచూపిన నాయకుడు దేశం కోసం తన ప్రయాణాన్ని సాగించే అలుపెరుగని బాటసారి తను చేసే న్యాయపోరాటంలో పదవి పోయిన, చివరకు ప్రాణమే పోయిన లెక్కచేయకుండా ఈ దేశమే నా ఇల్లంటూ ప్రజలతో మమేకమైన నాయకుడు అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి - కొనపూర్ ఉపసర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, మండల బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అసద్ భీ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పవన్ రాజ్, మండల ఉప అధ్యక్షులు బొత రాములు, మండల నాయకులు మహిపాల్ రెడ్డి, హన్మాత్ రావు, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్, బీసీ సెల్ కార్యదర్శి ఐల్లేష్, వార్డు సభ్యులు సతీష్,యూత్ నాయకులు సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు రమేష్, నాగయిపల్లి శివరములు, ఐల్లేష్, సుధాకర్, బాల నర్సిమా, నాయకులు మహేందర్ నాయక్, సుదర్శన్ గౌడ్, లక్ష్మణ్, రాములు, రాజు, వీరేశం, నాగేష్, రమేష్, శ్రీను ఆగభూసి, రవి, నిల నర్సిమా తదితరులు పాల్గొన్నారు.



# రాజాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

- రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు,మందులను ఉచితంగానే సరఫరా చేయాలి
- లక్షలోపు రుణమాఫీని వెంటనే అమలు చేసి, కొత్త రుణాలను మంజూరు చేయాలి
- 216 సర్వే నంబర్ లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఆపాలి



రాజాపేట, జూన్ 19(తీన్మార్ న్యూస్):

ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో రైతులకు అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఉచితంగానే సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎ ఐ కె ఎం ఎస్) ఆధ్వర్యంలో సోమవారం రాజపేట తహశీల్దార్ కార్యాలయం ముందు రైతుకు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కు డిమాండ్స్ తో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా, ఎఐ కెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం లు మాట్లాడుతూ, వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినప్పటికి ప్రభుత్వం, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందుబాటులో ఉంచి, ఉచితంగా సరఫరా చేయాలని, కానీ, ప్రభుత్వం, వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, రైతులు ప్రైవేట్ షాప్ లలో విపరీతమైన ధరలతో కొనుగోలు చేస్తున్నారని, కల్తీ వీ కావడంతో, మొలకెత్తడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు పర్యాయాలు కేసిఆర్ ఎన్నికలో లక్షలోపు రుణమాఫీని చేస్తానని చెప్పి, కాలయాపన కే పరిమితం అవుతుందని, ఇప్పటికైనా లక్ష లోపు రుణమాఫీ నీ అమలు చేసి, కొత్తరునాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 216 సర్వే నంబర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుట్ట పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నప్పటికి, ఈ భూములను కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొంత మంది అధికారులు, ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై స్వాహా చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, భూ అక్రమాలను అరికట్టాలని, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు, బుగ్గ కొమురయ్య, పుప్పాల సిద్దులు, కడారి పర్వతాలు, కొజిగ వీరయ్య, బచ్చుల నర్సింహులు, చిర బోయిన కొమురయ్య, కొంగరి సాయిరాం,గడ్డం యాదగిరి, రంగ రాజు, బైకని బిక్ష పతి, దోమల ఉపేందర్, మహిళా కూలీలు పాల్గొన్నారు.

## బొందుగులలో హరిత కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ




రాజాపేట, జూన్ 19(తీన్మార్ న్యూస్):

రాజపేట మండలం, బొండుగుల గ్రామంలో సోమవారం హరిత కార్యక్రమాన్ని ఘనంగా సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత హరిత విప్లవంతో రాష్ట్రంలో వృక్ష సంపద పెరిగిందన్నారు. ఏటా ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జమీల్, గ్రామ పెద్దలు, నాయకులు, రైతులు, మహిళలు, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభలు

- నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా కోర్వి శ్రీనివాస్ నియామకం



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ లో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లాలోని కనగల్ మండలం, జి.యడవల్లి గ్రామానికి చెందిన కోర్వి శ్రీనివాస్ ముదిరాజ్ ని జిల్లా అధ్యక్షులు కేశబోయిన శంకర్ ముదిరాజ్ నియమించారు. అనంతరం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ హక్కుల కొరకై నా వంతుగా పోరడుతానని, నాపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. నల్లగొండ జిల్లా ముదిరాజ్ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామక్రిష్ణ ముదిరాజ్ అధ్యక్ష్యతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా ఫిషరీస్ విభాగం అధ్యక్షులు చాగంటి రాములు ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు బొమ్మకంటి లింగస్వామి, కోర్వి శేఖర్, బొమ్మరబోయిన చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఐ.టి, జె.ఈ.ఈ అడ్వాన్స్ 2023లో జయ విజయదుందుభి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్):

ప్రతిష్టాత్మక ఐ.ఐ.టి, జె.ఈ.ఈ అడ్వాన్స్ 2023 పరీక్షలో సూర్యాపేట కు చెందిన జయ ఒలింపియాడ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఆలిండియా 12,61,101,149,155,221,238,256, 687, 796, 871, 951,975 వంటి ర్యాంకులు సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. యన్.కృష్ణ ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 687వ ర్యాంకు సాధించారు. యం. వినీల్ అన్ని క్యాటగిరీలలో వి.ప్రేమంతోష్, ఆలిండియా 12వ ర్యాంకు, జి.నిశాంత్ ఆలిండియా 61వ ర్యాంకు, యం.సాయినాధ్ ఆలిండియా 101వ ర్యాంకు, ఆర్.నవీన్ ఆలిండియా 149వ ర్యాంకు, ఎన్.రికిత్ రెడ్డి ఆలిండియా 155వ ర్యాంకు, ఎల్.యశ్వంత్ ఆలిండియా 221వ ర్యాంకు, యం.మనస్వి ఆలిండియా 238వ ర్యాంకు, యం.లక్ష్మీప్రసన్న ఆలిండియా 256వ ర్యాంకు, యం.డి.నవీద్ ఆలిండియా 796వ ర్యాంకు, యం.ప్రనీతరెడ్డి ఆలిండియా 871వ ర్యాంకు, ఈ భరత్ ఆలిండియా 951వ ర్యాంకు ఎ.జీవన్ కుమార్ ఆలిండియా 975వ ర్యాంకులు సాధించారని తెలిపారు. నీట్ 2023లో జయ స్కూల్ విద్యార్థులు సాధించిన మార్కులు జి.తేజశ్విని 618, ఒ.కేదారీశ్వర్ 599, ఎస్.కె.రీషా 582, బి.జాహ్నవి 556 మార్కులు సాధించారని ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

## గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొన్న ఆటో

కొత్తపేట :

కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం జొన్నాడ 216ఏ నెంబరు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయలవ్వగా వారిలో పట్నాల ప్రశాంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఆటో గుర్తు తెలియని వాహనాని డీ కొనడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. వీరంతా ధవలేశ్వరం గ్రామానికి చెందినవారుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ పై రాజమహేంద్రవరం తరలించారు.

## హక్కుల సాధన కోసం మాదిగలు ఐక్యం కావాలి





- టి ఏమ్మార్పిస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ

తుంగతుర్తి, జూన్ 19(తీన్మార్ న్యూస్) :

మాదిగల హక్కుల సాధన కోసం మాదిగలందరూ ఐక్యం కావాలని టి ఏమ్మార్పిస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మాదిగల జీవితాలు ఎలా ఉన్నాయో తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కూడా పెద్దగా మార్పులు ఏమీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మాదిగలను పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మాదిగలు ఐక్యంగా ఉండి అన్ని రాజకీయ పార్టీలు మాదిగల వద్దకు వచ్చేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాదిగలపై దాడులు అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్న తరుణంలో మాదిగలందరూ ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. మాదిగలు అందరూ ఒక తాటిపై వచ్చి రాష్ట్ర రాజకీయాలను శాసించేలా ఉన్నత స్థాయికి చేరేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగరాజు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి సూరయ్య, కనుకు జానయ్య, బొజ్జ పరశురాములు, వంగాల వెంకన్న, కందుకూరి సోమయ్య, మరికంటి సైదులు, పాల్వాయి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## 21న జరిగే వేముల మహేందర్ రెండవ వర్ధంతిని జయప్రదం చేయండి

- వ్యకాస మండల కార్యదర్శి కల్కూరి రామచందర్



వలిగొండ, జూన్ 19(తీన్మార్ న్యూస్):


ఈ నెల 21న వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ రెండవ వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందని, వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కలుకూరి రామచందర్ పిలుపునిచ్చారు. ఈరోజు మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేముల మహేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ నిరంతరం వ్యవసాయ ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం పని చేశారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు వివిధ రకాల ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని, నిరంతరం పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన చివరి వరకు పేదలు వ్యవసాయ కూలీలు కార్మికుల కోసం పనిచేస్తూ మరణించారని, జూన్ 21న జరిగే రెండో వర్ధంతి కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, నాయకులు రుద్ర పెల్లి లింగయ్య, కంబాలపల్లి మల్లేశం, కల్కూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడి వ్యాపారం

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్
- చూసి చూడనట్టుగా అధికారులు

వలిగొండ, జూన్ 19(తీన్మార్ న్యూస్):

వలిగొండ మండల కేంద్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడీ కొనసాగుతున్నది. ప్రవేట్ పాఠశాలలో పుస్తకాల, టై, బూట్లు అని చెప్పి ఇష్టం వచ్చిన రేటు నిర్ణయించుకుని అమ్మకాలు జరుపుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల పవిత్రాత్మ సంబంధించిన యాజమాన్యం ఏలాంటి అనుమతులు లేకుండా పుస్తకాలు, డ్రెస్సులు అమ్మడం జరుగుతున్నది అది కూడా ప్రభుత్వ కార్యాలయం ఎంపీడీవో ఆఫీస్ పక్కనే యదేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్నారు. 2017 ఫీజుల నియంత్రణ జీవో కమిటీ ప్రకారం, ప్రైవేటు విద్యాసంస్థలు అమ్మకానికి నిబంధనలు ఉన్నపటకి వీటిని





పట్టించుకోకుండా అమ్ముతున్నారు. ఎంఈఓ కి ఫిర్యాదు చేసినా కూడా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా పై అధికారులు వెంటనే ప్రైవేటు విద్యాసంస్థల పైన, విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మండలంలోని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ ఉండేటట్లు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మక్తల్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ (అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, శ్రీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వాకిటి శ్రీహరి డిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ నుండి ర్యాలీగా వెళ్తూ శ్రీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది, అక్కడినుండి పార్టీ ఆఫీసులో భారీ కేక్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు %ు% వివిధ విభాగాలకు సంబంధించిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు %ు% బూత్ ఎన్ రోలర్స్ గార్లతో భారీ కేక్ ను కట్ చేయించడం జరిగింది, ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ నాయకులు ప్రసంగిస్తూ శ్రీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ద్వారా యావత్ భారతదేశం ప్రజలు ప్రశంసించడం జరిగింది, వారి నినాదం నఫ్రత్ చోడో – భారత్ జోడో అనే నినాదంతో భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకురావడం కొరకు భారత్ జోడోయాత్ర, భారత్ జోడోయాత్ర ద్వారా రాహుల్ గాంధీ విశేష స్పందన రావడం కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ పొందడం గతంలో హిమాచల్ ప్రదేశ్%ు% కర్ణాటక రాష్ట్రాలలో సంపూర్ణమైనటువంటి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కొరకై రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ద్వారా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది, రాహుల్ గాంధీ మీద అక్రమ కేసులు అంటగట్టి ఈడి సంస్థల ద్వారా అనేక ఇబ్బందులకు గురిచేసిన మొఖోని ధైర్యంతో ఆయన అడుగులు ముందుకు వేయడం ప్రశంసనీయం, కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనతో కోర్టు కేసులతో తన ఎంపీ పదవిని అదేవిధంగా ఇంటిని ఖాళీ చేయించిన కేంద్ర ప్రభుత్వం నిరంకుష వైఖరి పట్ల కర్ణాటక ప్రజలు కర్ణాటక రాష్ట్రం నుండి బిజెపి ప్రభుత్వాన్ని ఖాళీ చేయించడం జరిగింది, రాహుల్ గాంధీ యొక్క కుటుంబం త్యాగాల కుటుంబం స్వాతంత్ర సంగ్రామంలో అసువులు బాసిన కుటుంబం, భారత దేశం కోసం తుపాకి తూటాలకు%ు% మానవ బాంబులకు బలి అయినా కుటుంబం, పదవుల కొరకై ప్రాకులాడే ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో రెండుసార్లు ప్రధానమంత్రి అవకాశం వచ్చిన పదవిని కూడా త్యాగం చేసిన త్యాగాల కుటుంబం, అంతేకాకుండా దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసి ఒక రాష్ట్రంలో పూర్తిగా కాంగ్రెస్ పతనమవుతుందని తెలిసినా మన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన కుటుంబం, తన ప్రాణాలకు హాని ఉందని తెలిసినా కూడా లెక్కచేయకుండా దేశం కోసం, దేశ ప్రజల కోసం %ు%భారతదేశ ఐక్యత కోసం ఒకే నినాదం నఫ్రత్ చోడో –భారత్ జోడో నినాదంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తూ భారత దేశ ప్రజలను ఐక్యం చేస్తూ జయహెూ రాహుల్ గాంధీ, జై జయహెూ రాహుల్ గాంధీ అంటూ దేశ ప్రజల మన్నలను పొందిన మన భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మక్తల్ నియోజకవర్గం ఘనంగా వేడుకలను నిర్వహిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పోలీస్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు, గొల్లపల్లి నారాయణ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, కట్ట సురేష్ కుమార్ గుప్తా (మాజీ ఉపసర్పంచ్) ఆనంద్ గౌడ్ మాగనూరు మండల అధ్యక్షుడు, విగ్నేశ్వర్ రెడ్డి ఉట్కూరు మండల అధ్యక్షుడు, రహమతుల్లా (ఆత్మకూరు మాజీ మండల్ అధ్యక్షుడు), విజయ భార్గవరెడ్డి, గంగాధర్ (ఆత్మకూరు మాజీ ఉపసర్పంచ్), పెద్దింటి మల్లేష్ ఎస్సీ సెల్ నియోజకవర్గం నాయకులు, ఎం. శ్రీనివాసులు, మందుల నరేందర్, గుంతలి రవికుమార్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గము ఉపాధ్యక్షులు, కల్లూరి గోవర్ధన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మహమ్మద్ ఫయాజుద్దీన్ మైనార్టీ మండల అధ్యక్షుడు, నరేష్ (మాజీ ఎంపిటిసి), మనివర్ధన్ (మాజీ సర్పంచ్ పారివుళ), కావాలి రాజేందర్ , ఓబులేష్ , బహదూర్ ,మధ్వార్ బాలు, పీర్ పాషా, నర్సింలు, కాశమప్ప, సురేందర్ రెడ్డి, ప్రభు, శరణు బసవ, మారెప్ప, ఆనంద్ నేరుడుగం, నరసింహ, లక్ష్మన్న వివిధ గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది



## మంచినీటి బోరును ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్



**కూసుమంచి, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న లింగరాంతండ శివారు గ్రామం గన్యతండలో ఇటీవల జడ్పిటిసి నిధులతో వేపించిన నూతన బోరుకు సోమవారం మోటార్ బిగించి డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ప్రారంభించారు. నీటిని విడుదల చేయడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఇన్నిరోజులు పడిన మంచినీటి కష్టాలు తీరడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, జడ్పిటిసి ఇంటూరి బేబీ శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ నాగేశ్వరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, టిఆర్ఎస్ నాయకులు జీ.వి, ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కిన, వార్డు సభ్యుడు వడ్త్యా బాలకృష్ణ గుగులోత్ దీప్లా, గ్రామ సెక్రెటరీ నర్రా స్రవంతి, నాయకులు బానోత్ వచ్చా,వడ్త్యా బాసు, గూగులోత్ వీరన్న, వడ్త్యా బాలాజీ, బానోత్ కొటియ్య రాంబాబు, మహేందర్, గూగులోత్ మన్న, రవికుమార్ పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పుల్లారావు



**ఖమ్మం, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

హైదరాబాద్ లోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగనబోయిన పుల్లారావు నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. పుల్లారావు గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంఘంలో చురుగ్గా పనిచేస్తూ కల్లూరు మండల అధ్యక్షులుగా సంఘ నిర్మాణానికి కృషి చేశారని అభినందించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ ఈ బాధ్యతను పూర్తి చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారికి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణకు మణిహారం హరితహారం



**కూసుమంచి, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. సోమవారం కూసుమంచి మండలం, గైగోళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని హత్యతండాలో గిరిజనులతో కలిసి మొక్కలు నాటిన సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొక్కలను నాటి పచ్చదనం కల్పించాలనేది సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వివిధ కార్యక్రమాలలో హరితహారం కార్యక్రమం ఒకటని అన్నారు. హరితహారం కార్యక్రమంతో గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు గ్రామాలు సుందరంగా రూపుదిద్దుకుంటు న్నాయని వారు తెలిపారు. పచ్చదనం పెంపొందించినప్పుడే వాతావరణంలో సమతుల్యత సాధ్యమవుతుందని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

## పాస్టర్ నియామకంలో ఘర్షణ

**ఒంగోలు, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామం లోని ఎస్సీ కాలనీ లో చర్చి పాస్టర్ ను నియమించే విషయంలో వైసీపీ, టీడీపీ నాయకులు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో కార్యకర్తలు గొడ్డళ్లు,కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో 17 మందికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారిలో 6 మందికి తలలకు తీవ్ర గాయాలు అవ్వగా 9 మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులు మార్కాపురం జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు జిల్లా వైద్యశాల వద్దకు చేరుకుని క్షతగాత్రుల ఫిర్యాదు తో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో డిజిటల్ స్కూల్స్

- **బ్లాక్ బోర్డు స్థానంలో ఐఎఫ్పీలు**

**విజయవాడ, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. నాడు – నేడు ఫలితంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. దీంతో సర్కార్ బడుల్లో విద్యా ప్రమాణాలు పెరిగాయి. ఇదే సమయంలో సాంకేతిక విద్యా వ్యవస్థను కూడా బలోపేతం చేయటంపై ఏపీ ప్రభుత్వ దృష్టి పెట్టిందఏపీ విద్యా రంగంలో మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే మనబడి నాడు-నేడు అనే కార్యక్రమంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోంది ప్రభుత్వం. దీంతోపాటు అమ్మఒడి పథకం కింద రూ. 15వేలు ఇస్తుండటంతో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల చేరిక సంఖ్య కూడా పెరిగింది. ఈ క్రమంలో జూన్ 12న 'జగనన్న విద్యా కానుక' పథకం కింద 43.10 లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ విద్యార ంగంలో మార్పు తీసుకురావటంలో తమ ప్రభుత్వం ముందుందని అన్నారు. విద్యారంగాన్ని రానున్న రోజుల్లో ప్రక్షాళన చేస్తున్నట్లు ప్రకటిం చారు. పాఠశాల స్థాయి నుంచే సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ, ఐఎఫ్‌పీ స్క్రీన్‌లు, స్మార్ట్ పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. మరి వీటి వల్ల కలిగే ప్రయోజనం ఏంటి? ఆయా సాంకేతికత ఏ విధంగా విద్యార్థులకు ఉపయోగపడుతుందనే దాన్ని విశ్లేషిస్తే....ఇప్పటివరకు ఏపీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్ బోర్డుపైన ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. తాజాగా సీఎం జగన్ బ్లాక్ బోర్డు స్థానంలో ఐఎఫ్పీలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటిం చారు. దీనిపై ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ఐఎఫ్పీ స్క్రీన్‌లు ఆడియో వీడియో కంటెంట్‌లను ప్లే చేయడానికి, స్టోర్ చేయడానికి ఉపయోగపడతాయి. ఇటువంటి పరికరాలు ఇప్పటికే కొన్ని ప్రైవేట్ మరియు అంతర్జాతీయ పాఠశాలల్లో వాడుకలో ఉండగా.. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఇదే జరిగితే.. బోధనా తీరు మరింత ఎఫెక్టివ్‌గా మారే అవకాశం ఉంది. విద్యార్థులు ఏమైనా ప్రశ్నలు అడిగినా వెంటనే గూగుల్‌లో సెర్చ్ చేసి వారి అన్ని డౌట్‌లను పరిష్కరించే అవకాశం ఉంటుంది. దీంతోపాటు డిజిటల్ బో ధన వల్ల పిల్లలు ఆ అంశాన్ని ఎక్కువ రోజులు గుర్తుంచుకునే వీలుం టుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు టెక్నాలజీ, ఆన్‌లైన్ మధ్యమాల ను అందించటం ద్వారా డిజిటల్ యుగంలో వెనుకబాటుతనం లేకుం డా మార్చవచ్చు. ఎప్పటికప్పుడు వచ్చే ట్రెండ్స్ కి తగ్గట్టు అప్డేట్ గా ఉం డటానికి, వారు మరింత విజయవంతం కావడానికి అవసరమైన నైపు ణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది. పాఠ్యా ంశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, లాంగ్వేజ్, చాట్ జీపీటీ వంటి అంశాలను ప్రవేశపెట్టేందుకు అధికారులు కృషి చేస్తున్నా రని సీఎం తెలిపారు. ఇవే అందుబాటులోకి వస్తే.. భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి వీలుంటుంది. అంతేకాకుండా.. రాష్ట్రంలోని విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలకు దీటుగా నిలచే అవకాశం ఏర్పడుతుంది. పాఠశాలల్లో ఆధునిక ఉపకం ణాలు ప్రవేశపెట్టడంతోపాటు ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ లాంగ్వేజ్ మాడ్యూల్స్, చాట్ జీపీటీని పాఠ్యాంశాల్లో చేర్చేందు కు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం ప్రకటించారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ దీనిపై నివేదిక సిద్ధం చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హైస్కూల్ విద్యార్థు లకు ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి కాన్సెప్ట్‌లను బోధించడం వల్ల ప్రపంచ స్థాయిలో అవకాశాలపై అవగాహన కలుగు తుందని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభు త్వం అనేక విదేశీ విద్యాసంస్థల్లో ప్రవేశ పరీక్షా అవసరమైన ఝఇఈఒలో 3 నుంచి 9 తరగతుల విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు యునైటెడ్ స్టేట్స్ ఆధారిత సంస్థ ఋూ (ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్)తో ఎంయూ (మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్)పై యూఎస్, యూరో పియన్ దేశాలు సంతకం చేశాయి. 2019-20లో, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలతో సహా మొత్తం 45,000 ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా మాధ్యమంగా ఆంగ్లాన్ని ప్రవేశపెట్టింది. అంతేకాకుండా ప్రతి జిల్లాలో ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని అమెరికా దేశం పంపి ఆంగ్ల భాషా బోధనా నైపుణ్యాల పై ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని ఇటీవల సీఎం తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ విద్య కూడా అందకు ండా పోయిందని... తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాల లను కార్పొరేట్ పాఠశాలల స్థాయికి చేర్చే విధంగా దృష్టి సారిస్తోందని మంత్రి బొత్స చెప్పారు. నాడు - నేడు పథకం కింద పాఠశాలలను ఆధునీకరించేందుకు రూ. 16,000 కోట్లు వెచ్చిస్తున్నామని... డిజిటల్ బోధనపై ప్రస్తుతం దృష్టి సారించామని పేర్కొన్నారు.

# జూలై 12న చంద్రయాన్

**నెల్లూరు, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ల్యాండర్, రోవర్, ఉపగ్రహానికి సంబంధించిన ఫొటోలను ఇస్రో ఇటీవలే విడుల చేసింది. జులై-12న ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి జులై-12న చంద్రయాన్-3 మిషన్ ప్రయోగిస్తారు. జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ జీఎస్ఎల్వీ ఎంకే నుండి చంద్రయాన్-3 మిషన్ ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. భూమిపై కాకుండా మరో ప్రదేశంలో తన వాహనాన్ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యాన్ని పొందడమే ఈ మిషన్ ఉద్దేశం. భారతదేశపు అత్యంత బరువైన రాకెట్ చంద్రయా న్-3. ఇస్రో చేత తయారు చేయబడిన మూడు దశల ప్రయోగ వాహ నం ఇది. చంద్రయాన్-3లో స్వదేశీ ల్యాండర్ మాడ్యూల్ , ప్రొపల్షన్ మాడ్యూల్ తో పాటు రోవర్ ఉంటాయి. ఇది గ్రహాంతర మిషన్ లకు అవసరమైన కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేస్తుంది. ల్యాండర్ మాడ్యూల్ కు నిర్ణీత ప్రదేశంలో రోవర్ ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యం ఉంటుంది. చంద్రుని మీద ప్రయోగానికి సన్నద్ధం చేసే హాట్ టెస్ట్, కోల్డ్ టెస్టులు ఇప్పటికే పూర్తి అయ్యాయని ఇస్రో ప్రకటించింది. ప్రయోగ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకు ండా ఉండేందుకు చంద్రయాన్-3లో హార్డ్‌వేర్, స్ట్రక్చర్, కంప్యూటర్లు, సాఫ్ట్‌వేర్, సెన్సార్లలో మార్పులు చేశారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి కోసం పెద్ద సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశారు. అదనపు సెన్సార్ కూడా జోడించారు. దీని వేగాన్ని కొలవడానికి లేజర్ డాప్లర్ వెలాసిటీమీటర్ ను కూడా అమర్చారు. చంద్రయాన్ 3 ద్వారా చంద్రుని ఉపరితలంపై ప్లాస్మా, పర్యావరణం, థర్మో ఫిజికల్ లక్షణాలు, భూకంప అవకాశా లను అధ్యయనం చేసేందుకు అవసరమైన సైంటిఫిక్ పరికరాల్ని పంపిస్తున్నారు. చంద్రయాన్ -1 ను 2008 అక్టోబర్ 22 న పిఎస్ఎల్వి-చీఒ రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఈ యాత్రలో ఇంపాక్టర్ ప్రయోగించారు. చంద్రుడిపై నీరు ఉందని ఈ ఇంపాక్టర్ కనుక్కుంది. అప్పటికి భారత్ తరపున ఇదే పెద్ద విజయం. దీనితో పాటు, చంద్రుని మ్యాపింగ్, వాతావరణ ప్రొఫైలింగ్ వంటి ఇతర పనులను కూడా చంద్రయాన్ -1 చేసింది. 2019 జులైలో చంద్రయాన్-2 ప్రయోగిం చారు. 2019 జూలై 15 న ఈ ప్రయోగం చేయాలని అనుకున్నా, సాంకేతిక కారణాల వలన ప్రయోగానికి 56 నిముషాల ముందు రద్దు చేసారు. క్రయోజనిక్ దశలో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని సరిచేసిన తరువాత, 2019 జూలై 22 న మధ్యాహ్నం 2:43 గంటలకు చంద్ర యాన్-2 ను జిఎస్ఎల్వి ఓఐ3 ఓ1 వాహనం ద్వారా ప్రయోగించి భూకక్ష్యలో ప్రవేశపెట్టారు. భూ కక్ష్యనుంచి విజయవంతంగా చంద్రుని కక్ష్యలోకి ఈ మిషన్ ని ప్రవేశ పెట్టారు. చంద్రుని కక్ష్యలో చేరాక, ప్లాన్ ప్రకారమే ఆర్బిటరు, ల్యాండరు విడిపోయాయి. ఆ తరువాత ల్యాండరు ఆ కక్ష్య నుండి రెండు అంచెలలో దిగువ కక్ష్య లోకి దిగి, అక్కడి నుండి చంద్రుడి ఉపరితలం పైకి ప్రయాణం సాగించింది. ల్యాండర్ చంద్రుడి ఉపరితలానికి 2.1 కి.మీ. ఎత్తులో ఉండగా, దానికి భూమితో సంబంధాలు తెగిపోయాయి. చంద్రయాన్ 2లో భాగమైన విక్రమ్ ల్యాండర్.. చంద్రుడిపై అడుగు పెట్టడంలో విఫలమైంది. ఆ తరువాత అది క్రాష్ ల్యాండ్ అయింది. ఉత్తర ధృవం వైపు నేలకూలిందని ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్-3 పై ఇస్రో భారీ అంచనాలు పెట్టుకుంది. చంద్రయాన్-2 వైఫల్యాలను అదిగమించి దీన్ని సక్సెస్ చేయాలని నిర్ణయించారు ఇస్రో అధికారులు. దానికి తగ్గట్టే ఏర్పాట్లు చేస్తున్నారు. జులై-12న చంద్రయాన్-3 ప్రయోగం మొదలవుతుంది. అయితే చంద్రయాన్ మిషన్ చంద్రుడిపై సేఫ్ ల్యాండ్ అయినప్పుడే ఇది సక్సెస్ అయినట్టు లెక్క. చంద్రయాన్ కి సంబంధించి తాజా ఫోటోలను ఇస్రో విడుదల చేయడంతో ఈ ప్రాజెక్ట్ పై మరింత్ ఆసక్తి పెరిగింది.

# ధరణి చుట్టూ రాజకీయ పార్టీలు

**హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

ధరణి పోర్టల్ అంశం ఈ మధ్య గట్టిగా చర్చకు వస్తోంది. రద్దు చేస్తామని ప్రతిపక్ష అంటే? అంతా బాగానే ఉందని ప్రభుత్వం పదే పదే చెబుతుంది. ఇది కాస్త ఎన్నికల వేళ.... తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిపోయింది. ఈ విషయంలో బీజేపీ...వాదన మరోలా ఉంది. గత కొద్దిరోజులుగా తెలంగాణలో ధరణి పోర్టల్ అంశంపై గట్టి గా చర్చ వినిపిస్తోంది. ప్రతిపక్షాలతో పాటు కొన్ని ప్రజాసంఘాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. అవన్నీ కేవలం ఆరోపణలు మాత్రమే అని అంటోంది ప్రభుత్వం. ఇక తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని ప్రధాన ప్రతిపక్షం(కాంగ్రెస్) పదే పదే చెబుతుండగా... అలాంటి వారికి ప్రజలు అవకాశం ఇవ్వొద్దని కోరుతు న్నారు గులాబీ బాస్ కేసీఆర్. ఇది కాస్త తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికల వేళ ధరణి అంశం ఎవరికి ఆయుధం కాబోతుందన్న చర్చ జోరుగా జరుగుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. పేదల చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూమిని ధరణి పేరుతో మళ్లించారని ఆరోపించారు. ప్రతి గ్రా మంలో రైతన్నలు ఇబ్బంది పడుతున్నారని చెబుతున్నారు. ఇదే అంశా లను ఆ పార్టీకి చెందిన నేతలందరూ ప్రస్తావిస్తున్నారు. స్థానికంగా జ రుగుతున్న సమావేశాల్లోనూ ధరణి సమస్యలను తెరపైకి తీసుకువ స్తూ... ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన 25 లక్షల లావాదేవీలపై విచారణ జరగాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. ధరణి పోర్టల్ సింపుల్ సాఫ్ట్ వేర్ కాదన్నారు. దోపిడీ చేసేందుకే ధరణి తీసుకొచ్చారని అంటున్నారు. పార్టీలోని కీలక నేతలే కాదు... స్థానిక నేతలు కూడా ధరణి అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఎన్నికల వేళ... ధరణిని ఓ అస్త్రంగా ప్రయోగించే దిశగా అడు గులు వేస్తోంది కాంగ్రెస్ఇక ధరణిపై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని బీఆర్ఎస్ తిప్పికొట్టే పనిలో పడింది. స్వయంగా ఆ పార్టీ అధినేత కేసీ ఆరే.... కాంగ్రెస్ ను తెగ టార్గెట్ చేస్తున్నారు. ధరణిని రద్దు చేస్తామనే వాళ్లనే బంగాళాఖాతంలో వేయాలని పిలుపునిస్తున్నారు. ధరణిని రద్దు చేస్తే... రైతుబంధు, బీమా వంటి పథకాలు అగిపోతాయంటూ గులాబీ పార్టీ నేతలు తెరపైకి తీసుకువస్తున్నారు. పారదర్శకంగా ఉన్న ధరణి రద్దు చేస్తే అనేక సమస్యలు వస్తాయని చెబుతున్నారు. రద్దు చేస్తామని చెబుతున్న పార్టీకి అధికారం ఇవ్వొద్దని కోరుతున్నారు. ఇక బీజేపీ వాదన మరోలా ఉంది. ఇదే అంశంపై స్పందించిన బండి సంజయ్?. ధరణిని రద్దు చేయమని అన్నారు. కానీ అందులో ఉన్న సమస్యలను పరిష్కారిస్తామంటూ కామెంట్స్ చేశారు. మరో వైపు రణిపై తెలంగాణ రాజకీయాల్లో గట్టిగా చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే ధరణిని రద్దు చేస్తామని పదే పదే చెబుతో ంది. ఇక అలా చేసే పార్టీలను బంగాళాఖాతంలో వేయాలంటూ బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలను కోరుతున్నారు. ఫలితంగా ఇరు పార్టీల మధ్య గట్టి వార్ నడుస్తోంది. ఇదే సమయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.... కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాదనకు భిన్నంగా. కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే.... ధరణిని రద్దు చేయమని స్పష్టం చేశారు. కానీ అందులో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రద్దు మాత్రం చేయమని చెప్పారు. ఇక ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కూడా.... కొనసాగిస్తామని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు కాస్త.... తెలంగాణ పాలిటిక్స్ లో ఆసక్తికరంగా మారాయి హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ సంయుక్త మోర్చాల సమావేశం జరిగింది. ఇందుకు కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్ తో కలిసి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన....బీజేపీ గ్రాఫ్ ను దెబ్బతీసి కాంగ్రెస్ ఇమేజ్ ను పెంచేందుకే కేసీఆర్ కుట్ర చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని పైకి లేపడానికి మోదీ మాకు మిత్రుడేనని సీఎం అంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు మోడీ ఎలా దోస్త్ అయ్యారో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శలు చేశారు. కేసీఆర్ ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడని ఫైర్ అయ్యారు. మోదీ మంత్రివర్గంలోని ఏ ఒక్క మంత్రిపై అవినీతి మరక లేదని.. కేసీఆర్ కేబినెట్‌లో అవినీతి మరకలేని మంత్రి లేరని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక.. సంక్షేమ పథకాలన్నీ మరిం త మెరుగ్గా అమలు చేస్తామన్నారుజమొత్తంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ?. ధరణి అంశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. రద్దు చేస్తామంటూ పదే పదే కాంగ్రెస్ చెబుతుండటం? బీఆర్ఎస్ కౌంటర్లు ఇస్తున్న నేపథ్యంలో?. వచ్చే ఎన్నికల్లో ధరణి అంశం గట్టి ప్రభావం చూపే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. అయితే ఇది ఎవరికి అస్త్రంగా మారబోతుందనేది చూడాలి?

# దమ్ముడటే నాపై పోటీ చేయి

- **పవన్ కు ద్వారపూడి సవాల్**

**కాకినాడ, జూన్ 19 (తీన్మార్ న్యూస్):**

పవన్ కళ్యాణ్ నా నియోజకవర్గం లో మీటింగ్ పెట్టలేక రూరల్ లో మీటింగ్ పెట్టాడు. పవన్ కళ్యాణ్ పార్టీ ఎందుకు పెట్టాడో తెలుసా. చంద్రబాబు నాయుడుకి తొత్తుగా అధికారం కట్టబెట్టడం కోసమేనని ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి ఏమి తెలుసు. నన్ను నమ్ముకున్న వాళ్లు ఇప్పటికీ నాతో వున్నారు. నా నువ్వు ప్యాకేజీ కుదరక నెల తిరగుండానే మళ్ళీ నన్ను సీఎం ను చేయండి అంటూ మతి తప్పి మాట్లాడుతున్నావు. నేను రౌడీ నీ అయితే కాకినాడ ప్రజలు రెండు సార్లు నన్ను ఎమ్మెల్యే ను చేశారు. నేనూ ఏ రోజు తుపాకీ పట్టుకుని రోడ్లు మీద రౌడీ గా తిరగ లేదు. నీ కోరిక తీరాలంటే సినిమా లో మాత్రమే నీకు సాధ్యం అవుతుంది. మా కుటుంబం గురించి తప్పు గా మాట్లాడు తున్నావు. నేను అసలు తాగను నేను చాలా మర్యాద పూర్వకంగా పెరిగిన కుటుంబం లో పెరిగాను. పోర్టు వివరాలూ నీకు ఏమి తెలుసు. పూర్తీ వివరాలూ తెలుసు కోఅని సూచించారు. ఎగుమతులు దిగుమతులు అక్రమార్జన అంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నావు. పిచ్చి పిచ్చిగా మాట్లాడకు. హాలిడే ట్రిప్పు వచ్చావు ఎంజాయ్ చేయని అన్నారు. నిజాలు తెలుసుకో బ్యానర్ లు కట్టనివ్వడం లేదు అంటున్నావు నేను తలుచూ కుంటే ఒక్క బ్యానర్ కూడ కట్టుకొలేవు. కుంభాభీషేకం భూమి లాక్కున్నారు అంటున్నావు. రా చూపిస్తా అక్కడ ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సీబీఎన్ కు వయసు ఐపోంది అందుకే ఆయనకు లాస్ట్ ఎలక్షన్. పాకేజ్ ఇచ్చే వాడు ఉండడు అనీ మనో నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నావు. రా బోయే రోజుల్లో నన్ను ఓడిస్తా అంటున్నావు. నీకు దమ్ముంటే ఇక్కడి నుంచే పోటీ చేసి నన్ను ఢీకొను. ఒక్కరికి సీటు ప్రకటించే సత్తా లేని నువ్వు నాకు పోటీనా అని ప్రశ్నించారు.

## పార్టీ కార్యక్రమాలతో ముప్పేట దాడి

తిరుపతి, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

ఓ వైపు నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారు. మరో వైపు చంద్రబాబునాయుడు వివిధ కార్యక్రమాల పేరుతో జనాల్లోకి వెళున్నారు. అదే సమయంలో ఇంచార్జులు అందర్నీ ప్రజల్లోకి పంపేందుకు మినీ మేనిఫెస్టోను రెడీ చేసి ఐదు బస్సులను నియోజక వర్గాలకు పంపుతున్నారు. ఇదే క్రమంలో కొన్ని ప్రచార కార్యక్రమాలను ఖరారు చేసుకుంటున్నారు. ఓ వైపు సోషల్ మీడియాలో ఉద్ధృతంగా ప్రచారం చేస్తూనే క్షేత్ర స్థాయిలో ప్రతి ఒటర్ నూ కలిసేందుకు టీడీపీ పక్కా ప్రణాళికలు వేసుకుంది. మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ నిర్ణయించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర కు షెడ్యూల్ ప్రకటించింది. పార్టీ నేతలంతా ఈ యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లనున్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ..టీడీపీ మేనిఫెస్టో ఉద్దేశాలను వివరించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 125 నియోజకవర్గాలను ఎంపిక చేసారు. ప్రతీ ఒక్కరికి ఈ పథకాలను తీసుకెళ్లటమే లక్ష్యంగా యాత్ర కొనసాగించనున్నారు. భవిష్యత్ కు గ్యారెంటీ పేరుతో సాగించే ఈ యాత్ర ద్వారా మహానాడులో పూరించిన ఎన్నికల శంఖారావంకు కొనసాగింపుగా ఈ యాత్ర చేపడుతున్నారు.టీడీపీ అమలు చేయబోయే కార్యక్రమాల్ని ప్రతిఒక్కరికీ తెలియచేయడంకోసం బస్సు ప్రచారం ప్రారంభిస్తున్నట్లు పార్టీ నేతలు ప్రకటించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలతో..ఆధునిక హంగులతో ప్రత్యేకంగా బస్సులను సిద్ధం చేస్తున్నారు. 125 నియోజకవర్గాల్లో మొత్తం 30 రోజులు ఈ బస్సులు ప్రచారం చేయనున్నాయి. ప్రతీ నియోకవర్గంలో స్థానిక కేడర్ కు ప్రాధాన్యత ఇస్తూ..అక్కడి అంశాలను ప్రస్తావిస్తూ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ఈ యాత్ర కొనసాగనుంది. స్థానికంగా ప్రజల సమస్యల పైన పార్టీ నేతలు స్పందించేలా ప్రణాళికలు సిద్ధం చేసారు. ప్రతీ వర్గానికి ఈ మేనిఫెస్టో ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించనున్నారు. వైసీపీ పాలనలో జరుగుతున్న వైఫల్యాను..దోపిడీని వివరిస్తామని టీడీపీ నేతలు చెబుతున్నారు. అదే సమయంలో పలు నియోజకవర్గాల్లో పార్టీ నేతలు పల్లెనిద్ర చేయనున్నారు. మేనిఫెస్టోకు ప్రాచుర్యం కల్పించటమే ఈ యాత్ర లక్ష్యంగా స్పష్టం చేస్తున్నారు.ఈనెల 19న చంద్రబాబు మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బస్సుల్ని ప్రారంభించనున్నారు. మేనిఫెస్టెను వివరిస్తూనే ప్రజాభిప్రాయం సేకరించనున్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా మరిన్ని నిర్ణయాలకు ఈ యాత్ర నాంది కానుంది. మహాశక్తి పేరుతో మహిళలకు చంద్రబాబు ప్రత్యేక పథకాలు ప్రకటించారు. దీని ద్వారా మహిళలకు కలిగే ప్రయోజనాలను వివరించనున్నారు. మహిళ 'మహా' శక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబంలో 18 ఏళ్ళు నిండిన మహిళలకు "స్త్రీనిధి" కింద నెలకు 1500 రూపాయలను నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15,000లు అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. "దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు.టీడీపీ అధినేత చంద్రబాబు మూడు ప్రాంతాల్లోనూ మూడు సభల్లో పాల్గొనేలా షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. ముందుగా 125 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఖరారు చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ప్రచారం కల్పించేలా బస్స యాత్ర ఉండనుంది. మొత్తంగా ఎన్నికలకు తొమ్మిది నెలలు ఉండగానే టీడీపీ పూర్తి స్థాయిలో ప్రచారంలో దిగింది. ఎక్కడ చూసినా టీడీపీ ప్రచార కార్యక్రమాలే కనిపించేలా ప్లాన్ రెడీ చేసుకుని.. ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు.

## కంట కన్నీరు... పంట పన్నీరు

రాజమండ్రి, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

పవన్ కళ్యాణ్ జూన్ 14న ప్రారంభించిన వారాహి విజయ యాత్ర ఊహించిన దానికంటే విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఈ విషయం తెలుగు దేశానికీ కొంత ఊరట కలిగిస్తున్నా, మరో వైపు ఇబ్బంది కూడా పెడుతోంది. ఎన్నికల్లో పవన్ ఇమేజ్ తమకు ఉపయోగపడుతుందని వాళ్ళు భావిస్తూ ఉండొచ్చు. కానీ యాత్రలో అనూహ్య జన స్పందన దేశం నేతల పునరాలోచనలో పడేస్తోంది. యాత్ర సందర్భంగా చేస్తున్న ప్రసంగాల్లో పవన్ కళ్యాణ్ తనని సీఎం చేయాలని అభిమానులను అభ్యర్థిస్తున్నారు. వైకాపా నేతలకు కొన్నిసార్లు సీరియస్ గా వార్నింగ్ ఇస్తున్నారు. మరికొన్నిసార్లు వెటకారంతో వాళ్లని ఇరుకుని పెడుతున్నారు. పవన్ ప్రసంగాలకు ఆయన అభిమానులతో పాటు, స్థానికులు కూడా చప్పట్లతో పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. యువగళం పేరుతో లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ఈ స్థాయిలో స్పందన లేకపోవడం తెలుగుదేశం వర్గాలను ఇరుకుని పెడుతోంది.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ పొత్తుల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఉండొచ్చు. భవిష్యత్తులో ఆయన రాష్ట్రమంతా పర్యటించిన తర్వాత జనం స్పందన చూసి అసెంబ్లీ సీట్లు బేరసారాలకు దిగొచ్చు. ఓ పదో, ఇరవయ్యో సీట్లు ఇచ్చి జనసేన అభిమానులను తమ ఓటు బ్యాంకుగా మార్చుకోవాలనుకున్న తెలుగుదేశం పార్టీ ఆశలకు వారాహి విజయ్ యాత్ర కళ్ళెం వేస్తున్నట్లు ఉంది. తమ షేర్ సీట్లను పెంచమని జనసేన కోరవచ్చు. యాభై నుంచి బేరం మొదలు పెట్టె అవకాశాలు ఉన్నాయి. ఇలా అయితే చంద్రబాబు నిజంగా ఇరుకున పడతారు. చంద్రబాబుకు ఉన్న మీడియా మద్దతు పవన్ కళ్యాణ్ కి లేదు. ప్రస్తుతం కూడా చంద్రబాబుని సపోర్ట్ చేసే మీడియా వారాహి విజయ యాత్రను పెద్దగా హైలైట్ చేయడం లేదు. పవన్ వైకాపా నాయకులను, ముఖ్యానంగా ముఖ్యమంతి జగన్ ని తిడితే బాగా హైలైట్ చేస్తోంది. లోకేష్ పాదయాత్రకి ఇచ్చిన ప్రాధాన్యతని వారాహి విజయ యాత్రకు ఇవ్వడం లేదు. పొత్తుల విషయంలో పవన్‌ను వెనక్కి లాగేది చంద్రబాబుకి ఉన్న మీడియా బలం మాత్రమే. బయటకు చెప్పలేక పోతున్నా వారాహి విజయ యాత్ర మాత్రం తెలుగు దేశానికి ఒకేసారి మోదాన్ని, ఖేదాన్ని కలిగిస్తున్నాయి.

## వాంబే కాలనీలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు...

విజయవాడ, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

విజయవాడ అజిత్ సింగ్ నగర్ వాంబే కాలనీలో తెల్లవారుజామునే పాల ప్యాకెట్ దొరకదేమో గాని మద్యం ఏరులై పారుతుంది. జనావాసాల మధ్య అనధికారికంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారు అరికట్టాల్సిన పోలీస్ యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుండడంతో నిర్వాహకులకు మూడు పూవులు ఆరు కాయలు లామారింది. కాలనీవాసులకు శాపంగా? పరిణమించింది. తెల్లారి జామునే మద్యం విక్రయాలు జరుగుతుండంతో మందుకు బానిస అయిన వారు అప్పులు చేసి మరీ మద్యం తాగి అనారోగ్యం బారిన పడుతున్నారు.అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి, రోడ్డు వెంబడి తాగుబోతుల సైర విహారంతో ఇళ్ల నుండి బయటకు వచ్చేందుకు మహిళలు ఆందోళన గురవుతున్నారు..

# మారుతున్న జనసేనాని స్వరం

కాకినాడ, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

జనసేన అధినేత పవన్ స్వరం మారింది. బాడీ లాంగ్వేజ్ కూడా బాగా మారిపోయింది. ధరించే దుస్తుల విషయంలోనూ కాస్త కొత్తదనాన్ని చూపిస్తున్నారు. దీన్నిబట్టి చూస్తే ఆయన ఆలోచనలో మార్పు వచ్చిందా?, పొత్తుల విషయంలో పునరాలోచనలో పడ్డారా? గతంలో సీఎం పదవి అవసరం లేదని అన్న ఆయన, తాజాగా పిఠాపురం పాదగయ సాక్షిగా ఆ అవకాశం ఇవ్వండి అనడం వెనుక మర్మమేమిటీ?, పొత్తులు తేలకుండానే పిఠాపురంలో పోటీకి సన్నద్ధం అవ్వడం వెనుక ఉద్దేశ్యం ఏమిటీ అని అనేక ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. గత రెండు రోజుల నుంచి కాకినాడ జిల్లాలో పవన్ ప్రసంగంలో కొత్తదనం వచ్చింది. ఖచ్చితంగా ఆయన ఒంటరి పోరుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. కనీసం 30 చోట్ల అయినా గెలిస్తే కింగ్ మేకర్ అవ్వవచ్చని ఉద్దేశ్యంలో పవన్ ఉన్నట్లు సమాచారం.గతంలో పవన్ ప్రసంగంలో యువత సీఎం.. సీఎం.. అంటూ కేరింతలు కొడుతూ ఉంటే పవన్ వారించేవారు. పదవి అవసరం లేదని కేవలం ప్రశ్నించడానికే రాజకీయాలకు వచ్చానని అనే వారు. కానీ, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో పవన్ ప్రసంగం పూర్తిగా మారిపోయింది. ముఖ్యంగా పిఠాపురంలో ఆయన మాట్లాడుతూ.. తనకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వండి, ఖచ్చితంగా సుపరిపాలన చేస్తానని ప్రకటించేశారు. దీన్నిబట్టి చూస్తే ఆయన సొంతంగా పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఆయన వేషధారణనూ పూర్తిగా మార్చి వేశారు. జనంలో కొత్తగా కనపడాలనే ఉద్దేశ్యంతో సాదా సీదా హాఫ్ హ్యాండ్స్ చొక్కా, మామూలు ప్యాంటు ధరించి వారాహీలో ప్రసంగించారు. జనంలో బాగా మమేకమయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో చేస్తున్న అరాచకాల గురించి వివరంగా చెబుతున్నారు. అన్ని కులాల వారిని ఆకట్టుకొనే పనిలో పడ్డారు. కాకినాడ సభలో రెల్లి కులానికి చెందిన దంపతులను దగ్గరికి పిలిచి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.పవన్‌లో కొత్త దనం చూస్తుంటే రాష్ట్రంలో కింగ్ మేకర్ అవ్వాలనే ఉద్దేశ్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. 90 సీట్లు ఎవరు తెచ్చుకొంటే వారే ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తారు. కానీ ముక్కోణపు పోటీలో ఎవరికీ అన్ని సీట్లు వచ్చే పరిస్థితి లేదన్న భావన విశ్లేషకుల నుంచి వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో జనసేన అభ్యర్థులను రాష్ట్రంలో దాదాపుగా 100 పైచిలుకు స్థానాల్లో పోటీ చేయించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తుంది. కనీసం 30 సీట్లలో అయినా విజయం సాధిస్తే కింగ్ మేకర్ అవ్వవచ్చనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. గోదావరి జిల్లాలో పవన్‌కు మంచి ఫాలోయింగ్ ఉంది. 34 సీట్లు ఇక్కడే ఉన్నాయి. కనీసం 25 సీట్లలో గెలిచినా, మిగతా జిల్లాలో కనీసం పది సీట్లు అయినా వస్తాయనే నమ్మకంలో ఉన్నారు.సొంతంగా పోటీ చేస్తే కేడర్‌లో గందర గోళం ఉండదు. పోటీ చేసే నియోజకవర్గాల్లో అభ్యర్థి గెలిచినా ఓడినా, పార్టీ మాత్రం బలంగా ఉంటుంది. 2029 ఎన్నికల నాటికి వారు మరింత స్ట్రాంగ్ అవుతారు. పొత్తులు పెట్టుకోవడం, సీఎం పదవి కోసం వాటాలు పంచుకోవడం అవసరమా అనే ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నట్లు సమాచారం. పార్టీకి పెద్ద దిక్కు అయినా మాజీ మంత్రి హరిరామ జోగయ్య కూడా ఇదే సలహా ఇస్తున్నారు. పొత్తులకు ఆయన ససేమిరా అంటున్నారు. అయితే భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

# ఖమ్మంలో డ్రగ్స్ కేసు మూలాలు

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

హైదరాబాద్‌లో కలకలం రేపిన డ్రగ్స్ కేసు మూలాలు ఖమ్మంలో గుర్తించారు. ఇది కాస్తా బడా వ్యాపార వేత్తలు, ప్రముఖులు నివసిస్తున్న శ్రీరాం హిల్స్ పరిసర ప్రాంతాలకు పాకినట్లు తెలుస్తున్నది. ఖమ్మం నగరం శివారు ప్రాంతంగా ఉన్న శ్రీరామ్ హిల్స్‌ను కొంత మంది అక్రమ వ్యాపారాలు, భూ దందాలు వంటి మరెన్నో అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా మార్చుకున్నట్లు తెలుస్తున్నది. డ్రగ్ పెడ్లర్ కేపీ చౌదరి ఖమ్మంలో ప్రముఖులు నివాసం ఉండే ప్రాంతానికి వచ్చి మంతనాలు జరిపాడని తెలుస్తున్నది.అధికారులతో కొన్ని భూ వివాదాల్లో తల దూర్చి కోట్లల్లో సంపాదించాడని సమాచారం. గృహ సముదాయంలో ఎవరి ఇంటికి వచ్చాడు.. ఎందుకు వచ్చాడు.. ఎలాంటి వ్యాపారం నిర్వహించాడు వంటి అంశాలపై గోప్యంగా విచారణ జరుగుతున్నది. ఇతను ఎవరి కోసం ఖమ్మం రాకపోకలు సాగించాడు అనే కోణంలో కూపీ లాగుతున్నట్లు సమాచారం. మరోవైపు ఇతడితో అంటకాగిన అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రగ్ పెడ్లర్ కేపీచౌదరి వ్యవహారం ఇదే సముదాయానికి చుట్టుకొని ఉండటం సరికొత్త వివాదానికి తెరతీసిందని సమాచారం. కేపీ చౌదరి ఖమ్మం వాసి కావడం అనేక మంది ఇదే సామాజిక వర్గం నుంచి సినీ ఇండస్ట్రీలో ఉండటం వారితో పరిచయాలు ఉండటంతో పాటు ఖమ్మం, హైదరాబాద్ రాకపోకలు సాగిస్తుండటంతో ఈ వివాదానికి ఆజ్యం పోసినట్లు అయిందని భావిస్తున్నారు.కేపీ చౌదరి ఖమ్మంలో అనేక మంది ప్రముఖులు నివాసం ఉండే ప్రాంతానికి వచ్చి కొంత మంది ప్రముఖులతో మంతనాలు జరిపాడని సమాచారం. ప్రముఖ అధికారులతో కొన్ని భూ వివాదాల్లో తల దూర్చాడని సమాచారం. ఇతనికి ఉన్న పరిచయాలతో హైదరాబాద్, ఖమ్మంలో పలు భూ దందాల్లో జోక్యం చేసుకొని కోట్లల్లో అక్రమార్జనకు పాల్పడినట్లు సమాచారం. కేపి చౌదరికి వచ్చి పోయే ఆ భారీ గృహ సముదాయంలో ఎవరి ఇంటికి వచ్చాడో ..? ఎందుకు వచ్చాడో ..? ఎలాంటి వ్యాపారం నిర్వహించాడో తెలియాల్సి ఉంది. ఆయన రాకపోకలకు సంబంధించిన విచారణ గోప్యంగా జరుగుతున్నట్లు సమాచారం.అకస్మాత్తుగా డ్రగ్స్ దందాలోకి వచ్చి ఉండడని సిని ప్రొడ్యుసర్‌గా ఎదగడం వెనుక ఇతను చేసిన అక్రమాలు ఏమున్నాయో..? ఎలాంటి వ్యక్తులు ఇతనికి సహకరించారో ..? ఇతను ఎవరి కోసం ఖమ్మం రాకపోకలు సాగించాడో అనే కోణంలో హైదరాబాద్ స్థాయి అధికారులు కూపి లాగుతున్నట్లు సమాచారం. ఆయనతో అంటకాగి, అతను చెప్పింది చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లు తెలుస్తుంది. ఇన్ని రోజులు ఒలకబోసిన పెద్దరికం ఈ దెబ్బకు భూ స్థాపితం అయ్యి.. తాము తీసుకున్న గోతిలో పడతామని భావించి ఆందోళన చెందుతున్నారట. కాపాడమని ఎవరిని అడగాలి .. ఈ వ్యవహారంలో ఎవరు కాపాడుతారో తెలియక టెన్షన్ పడుతున్నారు. తాజా పరిణామాలతో కేపి చౌదరి సన్నిహితులు, అనేక మంది ప్రముఖులు తలలు పట్టుకుంటున్నారు.

# అనూహ్యంగా సెకండ్ లోకి కాంగ్రెస్

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. బీజేపీ స్పీడ్ తగ్గితే... కాంగ్రెస్ దూకుడు పెరిగింది. రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్ స్వరం కూడా మారింది. ఇలా గత కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల వెనుక గల ఆంతర్యమేంటో ఆ వివరాలపై ఓ లుక్కేయండి. ఇదొక్కటి అనే కాదు.. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ టార్గెట్‌గా కేసీఆర్ విమర్శలు చేస్తున్నారు. ధరణిని తీసివేస్తామన్న కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిస్తున్నారు. మె?న్నటి వరకు బీజేపీ ధోరణి, బీజేపీ లీడర్లపై విరుచుకుపడే బీఆర్ఎస్ నేతలు కూడా... ఇప్పుడు డైవర్షన్ తీసుకుని కాంగ్రెస్ పార్టీపైనే ప్రధానంగా దృష్టి పెడుతున్నారు. దీనికి గల కారణం ఏంటంటే... కర్ణాటకలో విజయంతో తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ వచ్చింది. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఉన్న నాయకుల్ని చేర్చుకోవంలో కాంగ్రెస్ పార్టీ సక్సెస్ అవుతోంది. ఈ తరుణంలో బలమైన క్యాడర్ లేని బీజేపీ కంటే.. కాంగ్రెస్‌తోనే ఎక్కువ ప్రమాదమని బీఆర్ఎస్ గుర్తించినట్లుంది. అందుకే కాంగ్రెస్ పై అస్త్రాలు ఎక్కుపెడుతోంది.తెలంగాణ కాంగ్రెస్ లో సరికొత్త జోష్ వచ్చింది. డీకే శివకుమార్– సిద్ధరామయ్యల స్ఫూర్తితో సీనియర్ లీడర్లు అంతా కలిసి పని చేస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అలా లీడర్లు అంతా కలిసి పాల్గొంటున్నారు. మరోవైపు.. ఆపరేషన్ కమలం పెద్దగా వర్కౌట్ అవకపోవడంతో ఆపరేషన్ హస్తం చేపట్టింది. ఇప్పటికే పొంగులేటి, జూపల్లి కృష్ణారావులు పార్టీలే చేరేలా మంతనాలు పూర్తి చేశారు. రేపో మాపో వారిద్దరు హస్తం గూటికి చేరనున్నారు. వీరితో పాటు నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత గుర్నాథ్ రెడ్డిలు సైతం హస్తం పార్టీకి టచ్ లో ఉన్నారు. మరోవైపు తాండురు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డితో విభేదాలు ఉన్న పట్నం మహేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలా బీఆర్ఎస్ కు ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లే అవుతుందనే సంకేతం.. ఇతర పార్టీల్లోని నాయకులకు పంపిస్తున్నట్లైంది. కర్ణాటకలో మాదిరి సంక్షేమమే లక్ష్యంగా మ్యానిఫెస్టో తయారు చేస్తున్నారు. ధరణి తీసిస్తాం. 2 లక్షల వరకు రుణమాఫీ అంటూ రైతుల్ని ఆకర్షించే పనిలో పడ్డారు. అలాగే, మహిళలకు తెలంగాణ అంతటా ఉచిత బస్సు ప్రయాణం అంటూ మహిళలను కూడా ఆకర్షిస్తున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ లోని ప్రియాంక గాంధీ తెలంగాణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీంతో.. ఈ సారి ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతానికైతే.. బీఆంఎస్ కాకపోతే అధికారంలోకి వచ్చే తామే అన్న భావనను జనాల్లోకి హస్తం పార్టీ గట్టిగానే తీసుకెళ్తుంది. ఇదే జోరు మున్ముందు కొనసాగితే... ఎన్నికల్లో ట్రై యాంగిల్ పోరు కాదు. కారు వెర్సస్ హస్తం యుద్ధమే జరగొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రూపాయి బిర్యానీ కోసం ఎగబడ్డారు

- వందల్లో జరిమానా పడేలా చేసుకున్నారు

కరీంనగర్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

ఈ మధ్య కాలంలో చాలా మంది రూపాయికే బిర్యానీ, 25 పైసలకే బిర్యానీ అంటూ తెగ ఆఫర్లు ఇస్తున్నారు. కొత్తగా హోటల్స్, రెస్టారెంట్లు ఓపెన్ చేసిన రోజు ఇలా చేస్తుంటారు. అయితే తాజాగా కరీంనగర్‌లోనూ ఓ బిర్యానీ సెంటర్ యజమాని శుక్రవారం రూపాయి నోటుకు బిర్యానీ ఆఫర్ ప్రకటించారు. దీంతో విషయం తెలుసుకున్న చాలా మంది హోటల్ వద్దకు ఎగబడ్డారు. పెద్ద ఎత్తున జనాలు వెళ్లడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. తాము వచ్చిన వాహనాలు ఎక్కడ పెట్టాలో తెలియని ప్రజలు.. నడి రోడ్డుపై వదిలేసి హోటల్ ముందు బిర్యానీ కోసం వేచి చూశారు. దీంతో ట్రాపిక్ పోలీసులు.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రోడ్డుపై వాహనాలు నిలపిన వారిపై కేసులు నమోదు చేశారు. 100 నుంచి 235 వరకు జరిమానాలు విధించారు.కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ సమీపంలో కొత్తగా ప్రారంభించిన ఒక బిర్యానీ సెంటర్ నిర్వాహకులు శుక్రవారం రూపాయి నోటు ఇచ్చిన వారికి బిర్యానీ ఇస్తామని ప్రకటించారు. ఇందుకోసం ప్రత్యేకంగా సమయాన్ని కూడా సూచించారు. ఈ విషయం సోషల్ మీడియాలో కూడా వైరల్ కావడంతో జనం రూపాయి నోటుకు బిర్యానీ కోసం పెద్ద ఎత్తున ఎగబడ్డారు. అరగంటలోనే 800లకు పైగా బిర్యానీ ప్యాకెట్లను కొనుగోలు చేశారు. చాలా మందికి బిర్యానీ లభించకపోవడంతో హోటల్ ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు వచ్చి బిర్యానీ సెంటర్ ను మూసి వేయించడంతో రోడ్ల మీద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వంద మంది వాహనాలకు 100 రూపాయల నుంచి 235 రూపాయల వరకు జరిమానా విధించారు. దీంతో కొందరు బిర్యానీ సెంటర్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో కొత్తగా ఓ హోటల్ ప్రారంభించారు. అయితే మొదటి రోజు కావడంతో అదిరిపోయే ఆఫర్ ప్రకటించి భోజన ప్రియులను టెంప్ట్ చేశారు. ఒక్క రూపాయి నోట్ ఉంటే చాలు చికెన్ బిర్యానీ పార్సిల్ తీసుకెళ్లొచ్చని ప్రకటించారు. అంతే ఇక రూపాయి నోట్ ఇచ్చి బిర్యానీ తీసుకెళ్లేందుకు మాసం ప్రియులు ఉదయం నుంచే హోటల్ ముందే క్యూ కట్టారు. నోటు ఇస్తేనే బిర్యానీ అని నిర్వాహకులు చెప్పారు. దీంతో పలువురు ఇళ్లకు వెళ్లిపోయారు. రూపాయి నోటు పట్టుకొని కూడా చా లా మందే హోటల్ కు రాగా... హోటల్ ఆవరణ ప్రాంతమంతా రద్దీగా మారింది. ఇప్పటికే మూడు వందల మంది వరకు వచ్చారని.. ఇంకా మూడు వందల మంది వచ్చినా ఇబ్బంది లేకుండా చికన్ బిర్యానీ అందిస్తామని హోటల్ నిర్వాహకులు తెలిపారు.

## ఎమ్మార్వోపై గిరిజనలు దాడి

వరంగల్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

మహబూబాబాద్ జిల్లాలో ఓ ఎమ్మార్వోపై గిరిజనలు దాడి చేశారు. ఓ వైపు వాళ్లు దాడి చేస్తుండగానే ఎమ్మార్వో పోలీసులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు ఆ ఎమ్మార్వోను కాపాడారు. పోలీసులు వస్తున్నట్లు గమనించిన గిరిజనులు వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. అయితే గాయాల పాలైన తహసీల్దార్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ లో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం భూసేకరణ సర్వేకు వెళ్లారు. అయితే సర్వే కోసం వెళ్లిన రెవెన్యూ అధికారులను గిరిజిన ప్రజలు అడ్డుకున్నారు. ఈక్రమంలో అధికారులకు, గిరిజనులకు మధ్య వాగ్వాదం చెలరేగింది. గొడవ ఎక్కువవుతుండడంతో.. రెవెన్యూ అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఆ తర్వాత కాసేపటికి అక్కడే ఉన్న ఎమ్మార్వో ఇమాన్యుయల్ పై గిరిజనులు దాడి చేశారు. ఓ వైపు వారి చేత దెబ్బలు తింటూనే తహసీల్దార్ తన ప్రాణాలను రక్షించుకోవడం కోసం పోలీసులకు ఫోన్ చేశాడు. జరిగిన విషయం చెబుతూ వెంటనే వచ్చి కాపాడమని వేడుకున్నాడు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఆ విషయం గుర్తించిన గిరిజనులు ఎమ్మార్వోనూ వదిలేసి పారిపోయారు. ముందుగా ఎమ్మార్వో ఇమ్మాన్యుయల్ ను మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అనంతరం కోర్టు కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని హైకోర్టు జడ్జి పరిశీలించారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే తహసీల్దార్ పై గిరిజనులు దాడి చేస్తుండగా.. అక్కడే ఉన్న పలువురు వీడియో తీశారు. దాన్ని నెట్టింట పోస్ట్ చేయగా.. స్థానికంగా వైరల్ గా మారింది. ఈ వీడియోను ఆధారంగా తీసుకొనే ఎమ్మార్వోపై దాడి చేసిన వారిని పట్టుకునే పనిలో పడ్డారు పోలీసులు.

## కాక రేపుతున్న పాదయాత్ర

నల్గొండ, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర నల్గొండ జిల్లాలో కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు ఎక్కుపెట్టడంతో బీఆర్ఎస్ నేతలు ప్రతివిమర్శలు చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఒక వైపు కర్నాటక ఫలితాలు.. మరోవైపు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో..టీ కాంగ్రెస్‌లో మరింత జోష్ పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భట్టి పాదయాత్ర ఎంటీ తర్వాత రాజకీయంగా ప్రకంపనలు రేగుతున్నాయి. నల్గొండ అభివృద్ధి, బీఆర్ఎస్ ఎన్నికల హామీలపై భట్టి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా జిల్లాకు చేసిందేమీలేదని విమర్శించారు భట్టి.భట్టీ కామెంట్స్ బీఆర్ఎస్‌లో కాకరేపాయి. భట్టి విక్రమార్క విమర్శలపై గుత్తా సుఖేందర్‌రెడ్డి ఫైరయ్యారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గమనం, గమ్యం లేకుండా పోయిందని విమర్శించారు. పాదయాత్రకు ప్రజల నుండి స్పందన కరువైందన్నారు గుత్తా సుఖేందర్‌రెడ్డి.గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యలపై కౌంటర్ ఎటాక్ చేశారు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. గుత్తా సుఖేందర్‌రెడ్డే గమ్యం, గమనం లేని పొద్దుతిరుగుడు పువ్వు అని విమర్శించారు. అధికారం ఎక్కడ ఉంటే అటువైపు వెళ్లే వ్యక్తి అని మండిపడ్డారు భట్టి విక్రమార్క.భట్టి విక్రమార్క పాదయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని కొనియాడారు రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే. నల్లగొండజిల్లాలో కొనసాగుతున్న భట్టిపాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ–బీఆర్ఎస్ రహస్యమిత్రులేనని విమర్శించారు మాణిక్‌రావ్ ఠాక్రే.మొత్తంగా..కర్ణాటక గెలుపు తర్వాత జోష్ మీదున్న కాంగ్రెస్ నేతలు..బీఆర్ఎస్‌ను గట్టిగా టార్గెట్ చేస్తున్నారు. ఐతే..తెలంగాణ అవతరణ దినోత్సవాల జోష్‌లో ఉన్న ఃఖీూ నేతలు కూడా కాంగ్రెస్ విమర్శలకు కౌంటర్లు ఇస్తున్నారు.

## ధాక్రేకు ఎదురు దెబ్బ

ముంబై, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) నాయకుడు ఉద్ధవ్ ఠాక్రేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఏకనాథ్ షిండే వర్గం ఆయనకు కూడా ఈ దెబ్బ తగిలింది. మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలు (ఎమ్మెల్సీ) మనీషా కయాండే ఉద్ధవ్ ఠాక్రే వైపు నుంచి తప్పుకున్నారు. ఆమె ఈ సాయంత్రం శివసేన (షిండే వర్గం)లో చేరనున్నారు. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) ఎమ్మెల్సీ మనీషా కయాండే ఈరోజు సాయంత్రం శివసేనలోకి ప్రవేశిస్తారని శివసేన నాయకుడు సంజయ్ సిర్సత్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమక్షంలో ఆమె అధికార నివాసమైన వర్ష బంగ్లాలో శివసేనలో చేరనున్నారు. దీంతో ఠాక్రే గ్రూపులో ఆందోళన పెరిగింది. ఠాక్రే గ్రాండ్ క్యాంప్ రోజున ఓ ఎమ్మెల్యే శివసేనలో చేరతారనే చర్చ సాగుతోంది. ముఖ్యంగా మునిసిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పార్టీ ప్రవేశం అత్యంత కీలకంగా మారింది. రాష్ట్రంలోని అనేక ప్రధాన మున్సిపాలిటీల గడువు ముగిసింది. రానున్న కాలంలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో ఠాక్రే వర్గం నుంచి షిండే వర్గంలోకి జోరుగా చేరికలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు చాలా మంది కార్పొరేటర్లు, ఆఫీస్ బేరర్లు ఠాక్రే వైపు వదిలి శివసేనలో చేరారు. శాసనసభ, శాసన మండలి రెండింటిలోనూ ఠాక్రేకు కొద్దిమంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఠాక్రేకు చెందిన ఎమ్మెల్యేలు క్రమంగా శివసేనలో చేరుతుండడంతో ఠాక్రే వర్గానికి ఆందోళన పెరిగింది.శాసనమండలి ఎమ్మెల్యే మనీషా కయాండే శివసేనలో చేరనున్నారు. 2009లో సియోన్ బీజేపీ నుంచి కోలివాడ నుంచి పోటీ చేశారు. ఆ తర్వాత 2012లో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో శివసేనలో చేరారు. 2018లో థాకరే ఆయనకు లెజిస్లేటివ్ కౌన్సిల్ బాధ్యతలు అప్పగించారు.

## మైలార్ దేవ్ పల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్):

ఇదివరకు పంజాబ్‌లో తరచూ మత్తు పదార్థాల గుట్టు రట్టు అయ్యేది. ఇప్పుడు మన తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ మాఫియాలు రెచ్చిపోతున్నాయి. చాక్లెట్లు అమ్మినట్లుగా డ్రగ్స్ అమ్మేస్తున్నాయి. ఈరోజు ఉదయం తాజాగా హైదరాబాద్... మైలార్ దేవ్ పల్లిలో భారీగా డ్రగ్స్‌ని పట్టుకున్నారు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు.వట్టేపల్లి, దుర్గానగర్ చౌరస్తా దగ్గర డ్రగ్స్ అమ్ముతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు. మొత్తం 400 మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్‌లను సీజ్ చేశారు

# ఆదిపురుష్ రికార్డు కలెక్షన్లు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా.. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కించిన 'ఆదిపురుష్' మూవీకి మొదటి రోజు రికార్డు కలెక్షన్లు వచ్చాయి. అదే కంటిన్యూ అవుతూ రెండోరోజు కూడా ఇది సత్తా చాటుకుంది. దీంతో రెండు రోజుల్లోనే ఈ చిత్రం రూ. 240 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దీంతో పాటు ఎన్నో రికార్డులను సైతం బద్దలు కొట్టేసింది. విజువల్ వండర్‌గా వచ్చిన 'ఆదిపురుష్' మూవీకి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో మూడో రోజు కూడా అదిరిపోయే స్పందన దక్కింది. ఫలితంగా ఇది ఆదివారం రూ. 17.07 కోట్లు షేర్ రూ. 28.555 కోట్లు గ్రాస్ రాబట్టింది. దీంతో నాన్ ఖీఖీఖీ రికార్డును నమోదు చేసింది. ఇక 3 రోజులకు కలిపి తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా రూ. 64.95 కోట్లు షేర్ రూ. 103.30 కోట్లు గ్రాస్ను వసూలు చేసింది. తెలుగులో భారీ స్థాయిలో 3 రోజుల్లోనే రూ. 64.95 కోట్లు షేర్ రాబట్టిన 'ఆదిపురుష్'.. తమిళంలో రూ. 1.35 కోట్లు కర్నాటకలో రూ. 10.15 కోట్లు కేరళలో రూ. 65 లక్షలు హిందీ ప్లస్ రెస్టాఫ్ ఇండియాలో రూ. 54.80 కోట్లు ఓవర్సీస్లో రూ. 19.10 కోట్లు షేర్ కలెక్ట్ చేసింది. ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఫస్ట్ వీకెండ్లో రూ. రూ. 151 కోట్లు షేర్ రూ. 302.50 కోట్లు గ్రాస్ వసూలు చేసింది.ఆరంభంలో నుంచే అంచనాలు ఉండడంతో 'ఆదిపురుష్' చిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా రూ. 240 కోట్లు మేర థియేట్రికల్ బిజినెస్ జరిగింది. దీంతో ఈ చిత్రం రూ. 242 కోట్లు షేర్ వసూలు చేస్తే క్లీన్ హిట్గా నిలుస్తుంది. ఇక 3 రోజుల్లోనే ఇది రూ. 151 కోట్లు షేర్ రాబట్టింది. అంటే ప్రభాస్ సినిమా సక్సెస్ సాధించాలంటే మరో రూ. 91 కోట్లు షేర్ను వసూలు చేయాల్సి వస్తుంది.




# వరుస సినిమాలతో జోరు మీదున్న విజయ్


లైగర్ డిజాస్టర్ తో కొద్దిపాటి గ్యాప్ తోనే ఖుషి సెట్స్ మీదకు తీసుకెళ్లిన రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఆ సినిమా పూర్తి కావస్తున్నా తన నెక్స్ట్ సినిమా కన్ఫర్మ్ చేయలేదు. ఫైనల్ గా ఒకేసారి తన రెండు సినిమాల ఎనౌన్స్ మెంట్ ఓపెనింగ్ ముహూర్తాలు కూడా జరుపుకున్నాడు. ఖుషి ఆల్మోస్ట్ చివరి దశకు చేరుకోగా పరశు రామ్ దర్శకత్వంలో ఒక సినిమా.. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో ఒక సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. ఈ రెండు సినిమాలు కూడా రెండు పెద్ద బ్యానర్ లు.. టేస్ట్ ఉన్న నిర్మాతలు నిర్మిస్తున్నారు. పరశురాం సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. గౌతం తిన్ననూరి సినిమా సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ ఫార్చ్యున్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్నారు. పరశురాం తో ఆల్రెడీ గీతా గోవిందం సినిమా చేసిన విజయ్ ఆ హిట్ కాంబోని రిపీట్ చేస్తూ అదే ఫలితాన్ని కూడా రిపీట్ చేయాలని చూస్తున్నాడు. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాకు టైటిల్ గా ఫ్యామిలీ స్టార్ లేదా కుటుంబరావు అని పరిశీలనలో ఉన్నట్టు టాక్. సో పరశురాం సినిమాతో మరోసారి గీతా గోవిందం తరహా పాత్రలోనే విజయ్ కనిపిస్తాడని తెలుస్తుంది. పరశురాం సినిమాలో హీరోలంతా కూడా చాలా సెన్సిబుల్ గా ఉంటారు. హీరోయిన్ పాత్రలకు కూడా మంచి వెయిట్ ఉంటుంది. అందుకే మృణాల్ ఠాకూర్ ని కథానాయికగా ఎంపిక చేసుకున్నారు. గౌతం తిన్ననూరి తో కమర్షియల్ సినిమా చేస్తున్నాడు విజయ్. ఈ సినిమా ప్రీ లుక్ పోస్టర్ తోనే సూపర్ క్రేజ్ వచ్చేలా చేసుకున్నాడు. జెర్సీ సినిమాతో తెలుగులో హిట్ అందుకుని అదే సినిమా హిందీలో కూడా డైరెక్ట్ చేశాడు గౌతం. ఇప్పుడు విజయ్ తో కూడా ఒక స్పోర్ట్స్ డ్రామా సినిమానే చేస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీ లీలని ఫిక్స్ చేశారు. విజయ్ శ్రీ లీల కాంబో కూడా అదుర్స్ అనిపించేలా ఉండబోతుంది. గౌతం సినిమా మాస్ సినిమాగా ఉండబోతుందని అర్థమవుతుంది. సో పరశురాం తో క్లాస్.. గౌతం తో మాస్ ఇలా రెండు వర్గాల ప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేస్తున్నాడు రౌడీ హీరో. వరుస ఎలాపులు వస్తున్నా తను మాత్రం ఎక్కడ తగ్గేదేలేదు అన్నట్టుగా ఉన్నాడు విజయ్ దేవరకొండ. అయితే ముందు రౌడీ హీరో అన్న ఇమేజ్ వచ్చినా విజయ్ సినిమాల ఎంపిక చూస్తుంటే విక్టరీ వెంకటేష్ తరహా కథలు చేస్తున్నాడని అనిపిస్తుంది. వెంకటేష్ లానే అటు క్లాస్ ఇటు మాస్ ఇద్దరిని అలరించేలా సినిమాలు చేశాడు. ఈ క్రమంలో తనని ఆడియన్స్ ఆదరిస్తున్న ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ సినిమాలకే పరిమితం అయ్యాడు. వెంకటేష్ కి స్టార్ ఇమేజ్ తెచ్చిన సినిమాలు ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్సే.. అవే వెంకీ మామకి సూపర్ హిట్ ఇచ్చాయి. ఇప్పుడు విజయ్ దేవరకొండ కూడా అదే రూట్ లో క్లాస్ మాస్ అనే తేడా లేకుండా అందరిని అలరించాలని ఫిక్స్ అయ్యాడని తెలుస్తుంది.



# రష్మికను మోసం చేసిన మేనేజర్

దక్షిణాదితో పాటు ఉత్తరాదిన కూడా జోరు చూపిస్తుంది రష్మిక మందన్నా తిరుగులేని పాపులారిటీ దక్కించుకుంది. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రెండేళ్ల క్రితం వచ్చిన పుష్పతో జాతీయ స్థాయిలో క్రేజ్ తెచ్చుకుంది. ముఖ్యంగా బాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడింది. ఈ సినిమాతో ఏకంగా మూడు బాలీవుడ్ ప్రాజెక్టలలో నటించే ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో మూడు, నాలుగు సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ రూ.80లక్షలు మోసపోయిందట. రష్మిక దగ్గర ఎంతో నమ్మకంగా పనిచేస్తున్న మేనేజర్ ఆమెను దారుణంగా మోసం చేశాడని సోషల్ మీడియాలో పెద్ద చర్చలు జరుగుతున్నాయి. రష్మిక నుంచి ఆ మేనేజర్ సుమారు రూ. 80 లక్షలు దొంగలించాడని తెలుస్తుంది. దీంతో రష్మిక అతన్ని ఉద్యోగం నుంచి తొలిగించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై రష్మిక బయటకు చెప్పకుండా మౌనంగానే ఉంది. రష్మిక ప్రస్తుతం పుష్ప-2తో బిజీగా గడుపుతుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రష్మిక శ్రీవల్లీ పాత్ర పోషిస్తుంది. తొలిపార్టుతో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ సెకండ్ పార్ట్‌లోనూ అదరగొడుతుందని ఇన్‌సైడ్ టాక్. దీనితో పాటుగా యానిమల్ సినిమా చేస్తుంది. రణ్‌బీర్ కపూర్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే విడుదలైన ప్రీ-టీజర్‌కు తిరుగులేని హైప్ వచ్చింది. వీటితో పాటుగా రేయిన్‌బో అనే లేడి ఓరియెంటెడ్ సినిమా చేస్తుంది.





# భగవంత్ కేసరి నుంచి కాజల్ పోస్టర్ విడుదల

నందమూరి బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ హిట్లతో జోరు మీద ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి వీరసింహారెడ్డి మూవీతో మంచి సక్సెస్‌ను అందుకున్నారు. ఈ సినిమా తర్వాత అనిల్ రావిపూడితో తన 108వ సినిమా చేస్తున్నారు. అంతేకాదు ఈ సినిమాకు భగవంత్ కేసరి అనే టైటిల్ను ఇటీవల ఫిక్స్ చేసి ఓ టీజర్ కూడా రిలీజ్ చేశారు. ఈ సినిమా నుంచి రిలిజ్ అయిన టీజర్ పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్ర యూనిట్ ఎప్పిటికప్పుడు మూవీ అప్డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్ ను ఖుషి చేస్తూ వస్తున్నారు. మొన్న శ్రీలీల బర్త్ డే సందర్భంగా ఆమె పోస్టర్ ను రిలీజ్ చేయగా... ఇప్పుడు ఈ సినిమా నుంచి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో బాలయ్య సరసన నటిస్తున్న కాజల్ అగర్వాల్ ...పుట్టిన రోజు సందర్భంగా చిత్ర యూనిట్ బర్త్ డే విషేష్ చెబుతూ... ఓ పోస్టర్ రిలీజ్ చేసింది. కాజల్ చీరలో ఫస్ట్ లుక్ పోస్టర్ లో హోమ్లీగా కనిపిస్తుంది. ఇక ఆమె సైకాలజీ పుస్తకం చదువుతూ.. ఫోన్లో మాట్లాడుతూ కనిపిస్తుంది. చిరునవ్వు మొహంతో.. స్పెక్ట్స్ పెట్టుకుని ఉంది. ఈ పోస్టర్ లో మొత్తానికి కాజల్ చూసేందుకు హోమ్లీగా కనిపిస్తోంది.ఇక ఈ సినిమా విషయానికి వస్తే... ఈ సినిమాలో బాలయ్యను ఢీ కొట్టే విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ నటిస్తున్నాడు. బాలయ్య సరసన తొలిసారి కాజల్ అగర్వాల్ జోడి కట్టింది. ఈ చిత్రం హైదరాబాద్ లో షూటింగ్ జరుపుకుంటుంది. ప్రధాన తారాగణంపై మేకర్స్ కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం కన్నడ మలయాళం హిందీ భాషల్లో ఏక కాలంలో విడుదల చేయాలనే ఎ÷-లాన్ లో ఉన్నారు. ఈ సినిమాలో బాలయ్య బాబు మునుపెన్నడు చూడని అవతార్లో కనిపించనున్నారని సమాచారం. భగవంత్ కేసరి మూవీని దసరా కానుకగా విడుదల చేయనున్నారు మేకర్స్. దీనికి ఎస్ ఎస్ తమన్ సంగీతం అందిస్తున్నారు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM